



# ఎల్లో సింగం
YELLOW SINGAM
డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి
సంపుటి: 1 | సంచిక: 234 | పేజీలు 11 | వెల 4/- | శనివారం 9 ఆగష్టు 2025




# ఏజెన్సీకి కొత్త దిక్సూచి



- రూ.7557 కోట్లు గిరిజన సంక్షేమానికి
- తాగునీటి ప్రాజెక్టులకు రూ.2373 కోట్లు
- ఆరోగ్యానికి మెడికల్ కాలేజ్‌లు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు
- ప్రత్యామ్నాయ పంటలతో గంజాయి సాగుకు చెక్
- ఎన్‌టిఆర్ భరోసా, తల్లికి వందనం పథకాల విస్తరణ
- రాజకీయ సంకల్పంతో మారుమూలలకు అభివృద్ధి
- సికిల్ సెల్ నిర్మూలనకు మిషన్ 2047
- పాడేరు వేదికగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- సీఎం చంద్రబాబు పర్యటనకు ఉత్సాహం

*"గిరిజన సంక్షేమం అంటే వాగ్దానంగా మిగిలిపోయిన రోజులు గడచిపోయాయి. ఇప్పుడు అది యథార్థంగా మారుతోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కొన్ని నెలలలోనే మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి గత్యంతరం చూపించింది. రోడ్లు, ఆస్పత్రులు, తాగునీటి పథకాలు, విద్యా అవకాశాలు – ప్రతి రంగంలో ఆదివాసీలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు రాష్ట్రం ముందుకు సాగుతోంది. ఈ పరిణామానికి ప్రతీకగా, పాడేరు వేదికగా జరగబోయే అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవానికి సీఎం చంద్రబాబు హాజరుకానుండటం, గిరిజనులపై ఉన్న నిబద్ధతకు నిదర్శనం."*

## చంద్రన్న రాఖీ శుభాకాంక్షలు



**అమరావతి, ఆగష్టు 9(ఎల్లో సింగం):**

తెలుగింటి అక్కచెల్లెళ్లకు, సోదరభావానికి ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. "మీ కోసం నేనున్నానన్న భరోసా కలిగించే ఈ పండుగ, బంధాన్ని బలపరిచే శుభదినం. మహిళల రక్షణకు, గౌరవానికి మా కృషి నిరంతరం కొనసాగుతుంది. మీరు సురక్షితంగా, గౌరవంగా జీవించేందుకు ప్రభుత్వం మీతో ఉంది. రాష్ట్రాన్ని శాంతి, అభివృద్ధి మార్గంలో నడిపించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం. మహిళల సంక్షేమమే మా ప్రాధాన్యత" అని సీఎం పేర్కొన్నారు.

## నేడు పాడేరులో సీఎం పర్యటన

**పాడేరు, ఆగస్టు 8(ఎల్లో సింగం) :**
నేడు పాడేరులో సీఎం చంద్రబాబునాయుడు పర్యటించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 10.00 గం.లకు పాడేరు మండలం లగిసపల్లిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ కు చేరుకుంటారని అన్నారు. 10.25 గం. లకు వంజంగి గ్రామానికి బయలుదేరి వెళతారని, 10.25 గం.ల నుంచి 11.40 గం.ల వరకు దేవాలయ సందర్శన, ఆదివాసీ దినోత్సవంలో భాగస్వామ్యం, గృహాల సందర్శన, కాఫీ తోటల్లో రైతులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటారు. 11.45 గం.ల నుంచి మధ్యాహ్నం 01.05 గం.ల వరకు ప్రజావేదిక, పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో పాటు పలు ఒప్పందాలపై సంతకాలు అనంతరం బహిరంగ సభ ఉంటుందని అన్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా బయలుదేరి మధ్యాహ్నం 2.20 గం.లకు లగిసపల్లిలోని హెలిప్యాడ్ కు చేరుకొని విజయవాడకు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

## చంద్రన్నకోసం 108 ఆలయాల్లో గానం



- మొక్కు నెరవేర్చిన గాయని వరలక్ష్మీ
- దేవాలయాల్లో సంగీత కచేరీలతో ప్రత్యేక ఆరాధన
- సీఎంని కలసిన వీరా అభిమాని.. పుస్తకం బహూకరణ
- చంద్రబాబుకు ఆధ్యాత్మిక ప్రేమతో గౌరవం


## గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా



- ఎఎస్‌ఆర్ జిల్లాలో రూ.45.02 కోట్లు మంజూరు
- 286 పాఠశాలలకు గదులు - 85కి మరమ్మతులు
- జి.ఓ. 264తో నూతన ఆరంభం
- మౌలిక సదుపాయాలపై లోకేష్ ప్రత్యేక దృష్టి

ఎడారి వంటి మౌలిక సదుపాయాల్లో చదువు చెప్పుకుంటున్న గిరిజన పాఠశాలలకు ఇప్పుడు ఆశల అంకురం చూపించారు మంత్రి నారా లోకేష్. విద్యాశాఖను సవాలుగా స్వీకరించిన ఆయన, మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించేందుకు చొరవ చూపుతూ, ఎఎస్‌ఆర్ జిల్లాలోనే రూ.45.02 కోట్లతో పాఠశాలల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కేవలం భవనాల నిర్మాణం కాదు, భవిష్యత్తుకు పునాది వేయడమే ఆయన లక్ష్యంగా మారింది.

# ఏజెన్సీకి కొత్త దిక్సూచి



- రూ.7557 కోట్లు గిరిజన సంక్షేమానికి
- తాగునీటి ప్రాజెక్టులకు రూ.2373 కోట్లు
- ఆరోగ్యానికి మెడికల్ కాలేజ్‌లు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్
- అరకు కాఫీకి గ్లోబల్ బ్రాండ్‌గా గుర్తింపు
- ప్రత్యామ్నాయ పంటలతో గంజాయి సాగుకు చెక్
- ఎన్‌టిఆర్ భరోసా, తల్లికి వందనం పథకాల విస్తరణ
- రాజకీయ సంకల్పంతో మారుమూలలకు అభివృద్ధి
- సికిల్ సెల్ నిర్మూలనకు మిషన్ 2047
- పాడేరు వేదికగా అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం
- సీఎం చంద్రబాబు పర్యటనకు ఉత్సాహం

**అమరావతి, ఆగస్టు 08(ఎల్లో సింగం):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు నాయుడు పాడేరులో జరగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్‌తో  ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ సీఎం మాట్లాడుతారు.

**గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ప్రాజెక్టులు**

మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ కోసం రూ. 2404 కోట్లు ఖర్చు చేయనుంది. వచ్చే  ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీడీఏ చింతూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీడీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ప్లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయటంతో పాటు ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు.

**ఆదివాసీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత**

గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది.  అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటుంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై  సౌరఫలకాలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది. సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలనకు 'మిషన్-2047' ను ప్రారంభించిన ప్రభుత్వం .. ఇప్పటికే 1,487 మంది రోగులను గుర్తించి నెలకు రూ.10,000 చొప్పున ఫించన్ ఇస్తోంది. మరోవైపు ప్రకృతి వ్యవసాయంక ద్వారా గిరిజన రైతుల ఆదాయాన్ని పెంచేందుకు కూడా ప్రభుత్వం కృషి చేస్తోంది. అలాగే ఏజెన్సీలోని మారుమూల ప్రాంతాల్లో గంజాయి సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా ప్రోత్సహించేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేసింది.

# చంద్రన్నకోసం 108 ఆలయాల్లో గానం

## మొక్కు నెరవేర్చిన గాయని వరలక్ష్మీ

- ❑ దేవాలయాల్లో సంగీత కచేరీలతో ప్రత్యేక ఆరాధన
- ❑ సీఎంని కలసిన వీరభిమాని.. పుస్తకం బహుకరణ
- ❑ చంద్రబాబుకు ఆధ్యాత్మిక ప్రేమతో గౌరవం

**అమరావతి, ఆగస్టు 8(ఎల్లో సింగం):**
 ఏపీకి చంద్రబాబు సీఎం అయితే 108 దేవాలయాల్లో సంకీర్తనా గానం చేస్తానని మొక్కుకున్న గాయని వరలక్ష్మీ శుక్రవారం ముఖ్యమంత్రిని కలిశారు. రాష్ట్రం విడిపోయాక ఏపీ అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు సీఎం అవ్వాలనేదే తన బలమైన నమ్మకమని తెలిపారు.  అందుకే చంద్రబాబు సీఎం కావాలని కోరుకుంటూ 108 దేవాలయాల్లో సంగీత కచేరీలు చేస్తానని మొక్కుకున్నట్టు సీఎంకు వివరించారు. మంగళగిరిలో పుట్టిన తాను ముంబైలో స్థిరపడ్డానని.. కానీ జన్మభూమిపై మమకారాన్ని వదులుకోలేదని వరలక్ష్మీ చెప్పారు. సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొక్కు చెల్లించుకునేందుకు అన్నవరం దేవస్థానంలో తొలి కచేరీ నిర్వహించానని.. ఏపీతో పాటు మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో తాను సంగీత కచేరీ నిర్వహించానని సీఎంకు చెప్పారు. చివరి కచేరీ దుర్గమ్మ సన్నిధిలో నిర్వహించానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తాను నిర్వహించిన కచేరీల వివరాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కచేరీలకు సంబంధించి వరలక్ష్మీ రాసుకున్న పుస్తకాన్ని సీఎం పరిశీలించి సంతకం చేశారు. తన పట్ల వరలక్ష్మీ



చూపిన అభిమానానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రాభివృద్ధిని కోరుకున్న వరలక్ష్మీ లాంటి వాళ్లు తనకు అండగా నిలవడం, రాష్ట్రం కోసం, తన కోసం దేవుళ్లను ప్రార్థించడం వల్లే ప్రజల అభిమానానికి, కార్యకర్తల కష్టానికి దైవ కృప తోడైందని చంద్రబాబు అన్నారు. వరలక్ష్మీ లాంటి అభిమానులు తన మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పాలన చేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. వరలక్ష్మీతో పాటు ఆమె సోదరుడు శ్రీ భాష్యం రంగనాథ్ సీఎం చంద్రబాబును కలిశారు.



**అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**

**పాడేరు, ఆగస్టు 9(ఎల్లో సింగం):**
అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసీ సోదర సోదరీమణులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. మైదాన ప్రాంతాల మాదిరిగానే ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేసి, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
గత ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకున్నట్టు సీఎం చెప్పారు. రానున్న రోజుల్లో వారి అభిప్రాయాల మేరకు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. "ఆదివాసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది" అంటూ ఆయన అన్నారు.



# గిరిజన విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా

- ఎఎస్ఆర్ జిల్లాలో రూ.45.02 కోట్లు మంజూరు
- 286 పాఠశాలలకు గదులు.. 85కి మరమ్మతులు
- జి.ఓ. 264తో నూతన ఆరంభం
- మౌలిక సదుపాయాలపై లోకేష్ ప్రత్యేక దృష్టి

**అమరావతి, ఆగష్టు 8(ఎల్లో సింగం):**
రాష్ట్ర విద్యారంగంలో దశాబ్దాలుగా వేళ్లూనుకున్న సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. విద్యాశాఖను సవాల్ గా స్వీకరించిన లోకేష్ గత ఏడాదికాలంగా విప్లవాత్మక సంస్కరణలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థులు అనునిత్యం పడుతున్న ఇబ్బందులను వివిధ ప్రసార సాధనాల ద్వారా తెలుసుకున్న లోకేష్... వారి సమస్యల శాశ్వత పరిష్కారానికి నడుంకట్టారు. గిరిజన ప్రాంతాలలో నూరుశాతం శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు. మంత్రి నారా లోకేష్ చొరవతో మారుమూల ప్రాంతమైన అల్లూరు సీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కోసం రూ. 45.02కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం తాజాగా జి.ఓ నెం.264ని విడుదల చేసింది. ఇందులో ఇప్పటివరకు భవనాలు లేని, పూర్తిగా నూతన భవనాలు అవసరమైన 286 పాఠశాలల్లో అదనపు గదుల నిర్మాణానికి మరియు 85పాఠశాలల్లో మేజర్, మైనర్ మరమ్మతుల కోసం మొత్తంగా రూ. 45.02కోట్లు కేటాయించారు. ఈ పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశాలు జారీచేశారు. గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.

# మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

## - పురపాలక శాఖ మంత్రి నారాయణ

- ❑ మెప్మా మహిళలకు రూ.1 లక్ష ఆర్థిక సాయం
- ❑ 240 కంటైనర్ షాపులకు ఆమోదం
- ❑ 120 షాపులు త్వరలో ప్రారంభం
- ❑ రూ.4 లక్షల విలువైన షాపు ప్రణాళిక
- ❑ లక్ష రూపాయలు నారాయణ కుటుంబ నిధుల నుంచి
- ❑ చెన్నై బర్మా బజార్‌కి మహిళల అధ్యయన పర్యటన
- ❑ "చేతల మంత్రిని" అంటున్న నారాయణ
- ❑ హామీల అమలే కూటమి ధ్యేయం







**నెల్లూరు, ఆగష్టు 8(ఎల్లో సింగం):**
మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు.. ఇందులో భాగంగా మైపాడు గేట్ స్మార్ట్ సిటీ లో ఏర్పాటుచేస్తున్న కంటైనర్లను మంత్రి నారాయణ పరిశీలించారు.. ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు..తమ ఆర్థికాభివృద్ధికి షాపులు కేటాయించి, లక్ష రూపాయలు ఆర్థిక సాయం చేసిన మంత్రికి మెప్మా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు... అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు నెల్లూరు సిటీ లో 1000 మంది మెప్మా మహిళలకు షాపులు కేటాయించాలన్నది తమ లక్ష్యమని.. అందులో భాగంగానే తొలివిడతలో 240 షాపులు ఆమోదం తెలిపామన్నారు.. 120 షాపులు ఈ నెలలోనే ప్రారంభిస్తామని..ఒక్కొ షాపు ఏర్పాటుకు నాలుగులక్షలు ఖర్చు అవుతోందన్నారు..మెప్మా ,కార్పొరేషన్ లనుంచి రెండు లక్షలు సబ్సిడీ వస్తుందని..రెండులక్షలు బ్యాంకు ఋణం ఇస్తుందన్నారు..షాపులు తీసుకొన్న మహిళలకు ఒక్కొక్కరికి లక్షరూపాయలు సొంత నిది నుంచి ఇస్తానన్నారు.. బ్యాంకులోను లక్ష రూపాయలే ఉంటుందన్నారు..చెన్నై బర్మబజార్ లో వ్యాపారాలను పరిశీలించేందుకు మెప్మా మహిళలను పంపించామన్నారు..ఈ ఐదేళ్లలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని ఘంటా పదంగా తెలిపారు..వెయ్యి మందికి నా కుటుంబం నుంచి లక్ష రూపాయల చొప్పున ఆర్థికసహాయం అందిస్తానన్నారు.. ఎన్నికల ముందు ఇచ్చిన మాటను తూచా తప్పక అమలు చేస్తామని..ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమం కొనసాగిస్తున్నామన్నారు..మంచి చేస్తుంటే వైఎస్సార్సీపీ ఓర్వలేకుందిని..పనిలేక కోడిగుడ్డు మీద ఈకలుపీకుతున్నా రన్నారు..నేను మాటల మంత్రిని కాదని ,చేతల మంత్రిని నారాయణ తెలిపారు..ఎవరెన్ని చేసినా అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతాను అన్నారు.. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ తో పాటు టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, లెక్కల వెంక రెడ్డి,నారాయణ రెడ్డి,శేషమ్మ, రత్నమ్మ, టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కలలకు కూటమి అండ

## సంక్షేమ హాస్టళ్లలో నూతన అధ్యాయం - విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యం: మంత్రి డోలా

- విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి
- హాస్టల్ మరమ్మతులకు రూ.143 కోట్లు
- ఎస్సీ బాలికల వసతి గృహంపై మంత్రి ఆకస్మిక తనిఖీ
- విద్యార్థుల సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి
- అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం
- తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చే విద్య అందించడమే లక్ష్యం
- పేద విద్యార్థులకు అవకాశాల ప్రపంచం అందించనున్నాం

**తిరుపతి, ఆగస్టు 08(ఎల్లో సింగం):**
విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు తిరుపతిలోని చెన్నారెడ్డి కాలనీలో ఎస్సి బాలికల సంక్షేమ వసతి గృహంలో మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహములోని వంటగది, మరుగుదొడ్లు పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి స్వామి మాట్లాడుతూ.. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థుల విద్య, ఆరోగ్యం, భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. రూ.143 కోట్లతో హాస్టళ్లలో మరమ్మతులు చేశాం. విద్యార్థులకు అన్ని సౌకర్యా లు కల్పిస్తున్నాం. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి. పేద విద్యార్థులు సమాజంలో గొప్ప స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమనిమంత్రి డోలా శ్రీ.బాల వీరాంజనేయస్వామి అన్నారు.



# మాట నిలబెట్టుకున్న మంత్రి సుభాష్

- ఇల్లు లేని కుటుంబానికి గూడు కల్పనకు శ్రీకారం
- భూమి పూజ చేసి గృహ నిర్మాణాన్ని ప్రారంభించిన మంత్రి
- పేదల గుండెల్లో గూడు కట్టుకుంటున్న మంత్రి సుభాష్

కాజులూరు, ఆగస్టు 8 : ఎల్లో సింగం ప్రతినిధి...

ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం.. ఆపద అంటే ఆదుకోవడం.. కష్టంలో ఉన్న వారిని చూసి కనికరించడం ఆయన దినచర్య. తన.. మన.. అనే భేదం తెలియదు.. తెలిసిందల్లా ఒకటే..ఎదుటివారు పడే కష్టాలు చూసి.. నేనున్నానంటూ వెళ్లి ఆపన్న హస్తం అందించడమే ఆయనకు తెలిసిన విద్య. వివరాల్లోకి వెళితే కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామం తోటకాలనీకి చెందిన ఓ నిరుపేద మహిళ సుందరపల్లి జ్యోతి తన ఇద్దరు కుమార్తెలు సుందరపల్లి సత్య, అనూషలతో నిలవడానికి గూడు లేక చిన్న ప్లాస్టిక్ డేరా కట్టుకుని బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఎండకు వానకు ఆగని పరిస్థితి. జ్యోతి భర్త శేషారావు ఇటీవల కాలంలో బలవన్మరణం పొందారు. ఇంటి పెద్దదిక్కు ఉపాధి కోల్పోయిన ఆ కుటుంబం దీన స్థితిలో ఉన్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం పేరిట కూటమి ప్రభుత్వం ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కి ఆ నిరుపేద కుటుంబం తారసపడింది. ఆమె కష్టాలు విన్న మంత్రి చలించిపోయారు. మరో ఆలోచన లేకుండా ఆ పేద మహిళలకు గూడు నిర్మించి ఇవ్వాలని సంకల్పించారు. త్వరలోనే మీ ఇల్లు నిర్మిస్తానని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇరువురు కుమార్తెలకు ఉపాధి అవకాశం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో శుక్రవారం మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకునే క్రమంలో శుక్రవారం మంత్రి సుభాష్ గొల్లపాలెం వెళ్లి ఆ పేద మహిళ కుటుంబం, కూటమి నాయకులు, గ్రామ ప్రజల సమక్షంలో ఆ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు అందజేసి, నూతన గృహ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఇంటి నిర్మాణం పూర్తయ్యే వరకూ ఆ కుటుంబాన్ని వేరే అద్దె గృహంలో ఉంచి,ఆ కుటుంబాన్ని వేరే అద్దె గృహంలో ఉంచి, నెలవారి అద్దె తానే



చెల్లిస్తానన్నారు. మాట ఇవ్వడం.. వెంటనే గృహ నిర్మాణానికి వేగవంతంగా భూమి పూజ చేయడంతో ఆ కుటుంబంలో చెప్పలేనంత ఆనందం, కన్నీటి భాష్పాలతో మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. కూటమి నాయకులు, గ్రామ ప్రజలు సైతం ఔరా.. మంత్రి సుభాష్ గారి ప్రేమ, కరుణ, సేవాగుణం పట్ల ఉబ్బి తబ్బిబ్బయ్యారు. మంత్రి సుభాష్ సామాజిక సేవా గుణానికి చేతులెత్తి మొక్కారు. ఇదే కదా నిజమైన మానవత్వం అంటూ కీర్తించారు.

## గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన పాలన

### కాజులూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి సుభాష్

కాజులూరు, ఆగస్టు 8 :ఎల్లో సింగం ప్రతినిధి...

సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సుపరిపాలన అందించటంతో పాటు, అధికారులు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం కాజులూరు మండలం బందనపూడి గ్రామంలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అలాగే రూ. 4.5 లక్షలతో చెత్త నుంచి సంపద తయారు చేసే(ఎస్ డబ్ల్యు పి సి) షెడ్డు, రూ.4.28 లక్షలతో నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైను ను మంత్రి సుభాష్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం తగిన నిధులు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ప్రజల మౌలిక సదుపాయాలు తీర్చేందుకుగాను నిధులు వెచ్చించి, ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా మెరుగైన పాలన అందించేందుకుప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా మెరుగైన పాలన అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఏడాది కాలంలోనే రూ.125 కోట్ల నిధులు తీసుకొచ్చి



అభివృద్ధి చేశామన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పంచాయతీరాజ్ ఏఈ భవాని శంకర్, గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి సత్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్ వి జి కె రంగారావు కు ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బేబినాయన..

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

బొబ్బిలి కుమార్ రాజా కీర్తిశేషులు ఆర్ వి జి కె రంగారావు శత జయం తి సందర్భంగా శుక్రవా రం ఉదయం బంధు, మిత్ర సపరివార సమేతంగా వారి కుమారుడు ఎమ్మెల్యే బృందావనంలో ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం రాజా కళా శాలలో యాజమాన్యం ఏర్పాటు చేసిన శతాబ్ది ఉత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబినాయన పాల్గొన్నారు. కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యే బేబినాయన ను సాద రంగా ఆహ్వానించారు. ఈ వేడుక సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పలువురు మాట్లాడు తూ కుమార్ రాజా వారి రాజకీయ, రాచరిక విధానాలను గురించి మరియు వారి వ్యక్తిగత అభిరుచులు, వారు చేసిన ప్రజాసేవను గురించి కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే బేబినాయన మాట్లా డుతూ తాము రాజ కు టుంబలో పుట్టినప్పటికీ,



సామాన్యుల వలె జీవ నం సాగిస్తూ ప్రజాసేవ లో ఇంత మంచి పేరు తెచ్చుకోవడానికి కార ణం తమ తండ్రి గారి క్రమశిక్షణ అని అన్నా రు.వారికి బాగా చదువు కునే విద్యార్థులు అంటే ఎంతో అభిమానం అని, నిరుపేద కుటుంబంలో ఉన్న అటువంటి కొంద రు విద్యార్థులను సొంత ఖర్చులతో చదివించే వా రని తనకి కూడా అదే స్ఫూర్తి అని తెలిపారు. అంతే కాకుండా గురు వులు పట్ల కూడా ఆయ న ఎంతో గౌరవం చూపే వారని తెలిపారు, కాలే జ్ మరియు స్కూల్ విష యాల్లో గురువులు ఇ చ్చే సలహాలను పాటి స్తూ కళాశాలలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు తెచ్చా రని కొనియాడారు.వ్యక్తి గతంగా క్రీడలు పట్ల వా రికి ఆసక్తి ఎక్కువని తెలి పారు,80 పైన వయసు వచ్చినా టెన్నిస్ ఆడేవా రని అన్నారు. ప్రతిక్షణం వారి జ్ఞాపకాలతో గడు పుతూ ఉంటానని తెలి పారు, ప్రజాసేవలో తమ అన్నదమ్ములు ఎల్లప్పు డూ తమ తండ్రి సూచన లను ఎల్లప్పుడు పాటి స్తామని చెప్పారు. కాలే జ్ యాజమాన్యం ఏర్పా టు చేసిన "ఫెస్ట్-2025" పోస్టరును ఆవిష్కరిం చారు.అనంతరం, విద్యార్థినీ విద్యార్థులు చేసిన "ఫ్లాష్ మాబ్" డాన్స్ ను వీక్షించి, ఏర్పాటు చేసిన 60 స్టాళ్లను సందర్శించారు. విద్యార్థినీ విద్యార్థులు ఎమ్మెల్యే బేబినాయన తో సెల్ఫీలు తీసుకున్నా రు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ మున్సి పల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ రఘునాథ రావు,రిటైర్డ్ ఉపాధ్యా యులు గోనా అప్పారా వు, కళాశాల యాజమా న్యం, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు...

## విశ్రాంత ఉద్యోగుల సమస్యల సాధనకై " చలో - హైదరాబాద్ "




తెలంగాణ ప్రభుత్వ పెన్షన్ దారుల సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వ ర్యంలో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల "మహా ధర్నా" తేది :-11-08-2025,సోమవారం, స్థలం :- ఇందిరాపార్కు, హైదరాబాద్ దగ్గర, సమయం :- ఉదయం 11- 00 గంటల నుండి ఆరంభం, కావున ప్రతి విశ్రాంత ఉద్యోగులందరు మన దీర్ఘ కాలిక సమస్యల పై కదలి వచ్చి విజయ వంతం చేయగలరని కోరుచున్నా%శీ. ఖీతీశీఎ%:- ఏ. బాల మల్లేష్, జిల్లా అధ్యక్షులు, మూర్తి, ప్రధాన కార్యదర్శి, బాలరాజు, అడ్వైజర్, సి . యల్ . యాదగిరి, రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, తెలంగాణ. మేడ్చల్ /మల్కాజిగిరి జిల్లా శాఖ.

## గద్దర్ 2వ వర్ధంతి సభ

గద్దర్ ద్వితీయ వర్ధంతి కార్యక్రమం లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరు పేరు న ధన్యవాదములు కృతజ్ఞతలు. గద్దర్ అభిమానుల సంఘం అధ్యక్షులు, సి. యల్.యాదగిరి. గద్దర్ ఫౌండేషన్ అద్వ ర్య%శీ%లో తేది 06-08-2025 న రవీంద్ర భారతిలో నిర్వ హించిన గద్దర్ గారి 2వ వర్ధంతి సభను మధ్యాహ్నం 02-00 గం టల నుండి రాత్రి 10-30 గంటల వరకు స్వచ్ఛందంగా పాల్గొన్న ప్రజా కళాకా రులకు,గద్దరన్న అభిమానులకు,కవు లకు, రచయితలకు, దళిత, ప్రజా, కార్మిక, మహిళ, విద్యార్థి, యువజన, సంఘాల నాయకులకు,సినీ ప్రముఖు లకు,రాజకీయనాయకులకు, విద్యవే త్తలకు,జర్నలిస్టులకు, సామాజిక,సాహితి వేత్తలకు, తెల౯ంగాణ నలుమూల ప్రాంతాలల్లో పాటల ప్రవక్త గద్దర్ ద్వితీయ వర్ధంతి సభలు నిర్వహించిన ప్రతి వ్యక్తులకు, శక్తులకు, ముఖ్యంగా కళా కారులారా మీకు పాటలుపాడడానికి,ప్రదర్శనలు ఇవ్వడానికి సమయం ఇవ్వనందుల కు క్షమించాలి, అని వేడుకుంటున్నా ను.క్రమ శిక్షణకు మారుపేరు కళాకా రులు,గద్దరన్నా శిష్యులు.సభను విజ యవంతం చేసిన ప్రతి ఒక్కరికి పాద భివందనాలు. సి.యల్.యా దగిరి,అధ్యక్షులు,గద్దర్ అభిమానుల సంఘం.

## రక్తదానం చేయండి ప్రాణ దాతలు కండి

,

మచిలీపట్నం:: ఆగస్టు: 8: ఎల్లో సింగం న్యూస్.



మచిలీపట్నం గవర్నమెంట్ హాస్పిటల్ లో జ్యోతి అనే మహిళకు ఎమర్జెన్సీ సర్జరీ కోసం ఏ-పాజిటివ్ బ్లడ్ కావాలని మన అవనిగడ్డ బ్లడ్ డోనర్స్ సంప్రదించగా ,,చల్లపల్లికి చెందిన నాగేంద్రబాబు (నాగు)ను సంప్రదించారు, వెంటనే స్పందించిన నాగు తన 16వ సారి స్వచ్ఛంద రక్తదానం చేసేందుకు తక్షణమే అంగీకరించి మచిలీపట్నం వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పేషంట్ తరపున బంధువులు ధన్యవాదములు తెలిపినారు..

# సీఎం సహాయనిధి నుండి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన

# చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య



చీరాల ఎల్లో సింగం ప్రతినిధి): చీరాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో 33 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన రూ 39,90,544/- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని అన్నారు. అండగా నిలుస్తుందని అన్నారుముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి , చీరాల శాసనసభ్యులు శ్రీ మద్దులూరి మాలకొండయ్య గారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు , చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు, తెలుగుదేశం పార్టీ స్టేట్ బీసీ సెల్ సెక్రెటరీ శ్రీ నాసిక వీరభద్ర గారు, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం గారు పిక్కి నారాయణ గారు, జంగిలి రాముడు గారు, శరత్ గారు, వల్లెపు వేణు గారు కూటమి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దళిత వ్యతిరేకి, దళితుల పై కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం జరిగేలా చూస్తాము

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం ఆగస్టు 8 (ఎల్లో సింగం ప్రతినిధి): అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కిడారి క్యాంప్ కార్యాలయంలో విలేఖర్లతో మాట్లాడుతూ కలియుగ వేంకటేశ్వర స్వామి కొలువైన పవిత్రమైన తిరుమల తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో వైసీపీ అనుచరులు ఒక దళిత యువకుడిపై చేసిన క్రూరమైన దాడిని ఖండిస్తున్నాము. ఈ దాడి కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దౌర్జన్యం మాత్రమే కాదు, ఇది దళిత సమాజం మీద వైసీపీ నాయకత్వం చూపిస్తున్న దమనకాండకు నిదర్శనం. తిరుపతిలో భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు అభినయ్ రెడ్డి కార్యాలయంలో వైసీపీ రౌడీలు ఒక దళిత యువకుడిని బంధించి, స్పృహ కోల్పోయే వరకు క్రూరంగా కొట్టారు. ఈ దారుణ ఘటనను వీడియో తీసి, సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తూ, బాధితులను భయపెడుతున్నారు. పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమేఈ దారుణమైన ఘటన పుణ్యక్షేత్రమైన తిరుపతిని అపవిత్రం చేయడమే కాక, భూమన కరుణాకర్ రెడ్డి రౌడీయిజంతో సమాజంలోభయాందోళనలను సృష్టిస్తున్నాడ నడానికి స్పష్టమైన ఆధారం. తెల్లారి లేస్తే రౌడీయిజం చెయ్యడం... ప్రెస్ మీట్లు పెట్టి శుద్ధపూస స్టేట్మెంట్స్ ఇవ్వటం ఇదే భూమన నైజం... పరమ పవిత్రమైన తిరుమల తిరుపతిలో రౌడీయిజం చేస్తూ తిరుమల పవిత్రత దెబ్బతీసే కుట్ర నిత్యం చేస్తూనే ఉంటాడు. మాస్క్ అడిగిన పాపానికి ఏకంగా అధినేత ఒక డాక్టర్ని పొట్టన పెట్టుకున్నాడు ఆ పార్టీలో ఒకడేమో దళితుడిని చంపి డోర్ డెలివరీ చేస్తాడు...ఇంకొకడు గుండు కొట్టిస్తాడు. వైసీపీ ఒక దళిత వ్యతిరేక పార్టీ... అధికారంలో ఉన్నప్పుడు దళితుల మీద దమనకాండ కొనసాగించారు, అధికారం కోల్పోయిన అదే తీరు కొనసాగిస్తున్నారు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదు. భూమన కరుణాకర్ రెడ్డి లాంటి వారి రౌడీయిజం, అక్రమాలను సహించే ప్రసక్తే లేదు. కూటమి ప్రభుత్వం ఎవరినీ వదిలిపెట్టదు, న్యాయం జరిగేలా కఠిన చర్యలు తీసుకుంటుంది. తిరుమల పవిత్రతను కాపాడేందుకు, సమాజంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుంది. ఈ కిరాతకానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, న్యాయం జరిగేలా చూస్తాము అని అన్నారు.

## కోల్ ఇండియా కబడ్డీ పోటీలను నిర్వహించుకొనుటకు మనవి



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 8 ఎల్లో సింగం ప్రతినిధి : రానున్న కాలమంతా సింగరేణి యందు ఆటల పోటీల పండుగ ఉన్నది, కొత్తగూడెం ఏరియా పుట్టిన దగ్గర నుండి కూడా (స్పోర్ట్స్) లో కోల్ ఇండియా పోటీలు నిర్వహించలేదు. ఈ సంవత్సరం కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించుకునే అవకాశం మన సింగరేణికి వచ్చింది. కొత్తగూడెం ఏరియా క్రీడ ప్రదేశాలు మరియు అత్యుత్తమ క్రీడాకారులకు కొదవలేదు కావున వారి సహకారాన్ని తీసుకొని ఈసారి కబడ్డీ పోటీలను మన కొత్తగూడెం నిర్వహించాలి అని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ మరియు వివిధ ఆటల క్రీడాకారులు కోరుచున్నారని, కావున సింగరేణి యాజమాన్యం ఈ యొక్క కబడ్డీ పోటీలు నిర్వహించగలరని ఎండి రజాక్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది అందుకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు గారు సానుకూలంగా స్పందించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిశీలిస్తామని తెలియజేశారు

## గుర్తేడు మండలంగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు

### ఎమ్మెల్యే శిరీష దేవి భాస్కర్

వై రామవరం ఆగస్టు 8 (ఎల్లో సింగం ప్రతినిధి) గుర్తేడు మండల కేంద్రంగా ప్రకటించినందుకుగాను కృతజ్ఞతలు తెలియచేయుచున్నాము. శ్రీమతి మిరియాల శిరీష దేవి . మా వైరామవరం మండలం అప్పర్ పార్ట్ అయిన 1. గుర్తేడు. 2. పాతకోట 3. ధారగడ్డ 4. బొడ్డగండి 5. కానివాడ. ఈ గ్రామాలకు 2024 ఎలక్షన్ ప్రసారం నిమిత్తం ఎమ్మెల్యే సందర్శించినప్పుడు మాకు మండల కేంద్రమైన వై రామవరం సుదూర ప్రాంతంలో ఉండటం వలన మండల కేంద్రానికి వెళ్ళటానికి చాలా ఇబ్బంది పడుతున్నామని మా ప్రాంతం అభివృద్ధికి నోచుకోవటం లేదని ఒక విద్య వైద్యం విషయంలో గాని రహదారుల విషయంలో గాని సర్టిఫికెట్స్ విషయంలో గానీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరటంలో గాని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మా సమస్యను గౌరవ శ్రీమతి శిరీష దేవి ముందు మా ప్రాంత ప్రజలు విన్నవించుకొనగా మేము విన్నవించిన సమస్యలు వినగానే చలించిపోయి నేను మీకు అండగా ఉంటాను మీ ప్రాంతంలో ఈ సమస్యలు అన్ని తీరాలి అంటే గుర్తేడు మరియు అప్పర్ పార్ట్ లో ఉన్న గ్రామపంచాయతీలను కలుపుకొని గుర్తేడు ను ఒక మండల కేంద్రంగా ప్రకటించాలని ఆమె మాకు ఆరోజు ఇచ్చినటువంటి హామీ ప్రకారంగా శ్రీ గౌరవ ముఖ్యమంత్రి మా సమస్యలను వివరించి క్యాబినెట్ మీటింగ్లో ఆమోదించేలా చేసి వైరామవరం మండలం ఎగువ ప్రాంతానికి ఒక ప్రత్యేక మండలం గా శ్రీ ప్రభుత్వం వారు గుర్తేడు కేంద్రంగా ప్రకటింప చేయుటకు అలాగే మా ప్రాంత ప్రజలకు ఉన్న కష్టాలను తీర్చుటకు గాను ఎనలేని కృషి చేసినటువంటి గౌరవ ఎమ్మెల్యే మరియుఆమె భర్త శ్రీ మఠం విజయభాస్కర్ ఎగువ ప్రాంత ప్రజలు మరియు ధార గడ్డ. పాతకోట. బొడ్డగండి.కానివాడ. సర్పంచులుఅభినందనలు తెలియచేసారు. మరియు గుర్తేడు ను మండల కేంద్రంగా ప్రకటించినందుకుగాను గుర్తేడు సర్పంచ్ అయినటువంటి శ్రీ గొర్లె దుష్యంతుడు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియ చేశారు

## 'పురిటి గడ్డ 47 48వ" బూత్ వీవర్స్ " కాలనీ ( చేనేత) నందు"సుపరిపాలనలో తొలి అడుగు



పురిటి గడ్డ : (ఎల్లో సింగం ప్రతినిధి) చల్లపల్లి మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "సుపరిపాలనలో తొలి అడుగు " కార్యక్రమం "పురిటి గడ్డ 47 48వ" బూత్ వీవర్స్ " కాలనీ( చేనేత) నందు నిర్వహించడం జరిగినది. కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ పథకాల, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడం జరిగినది.. అదేవిధంగా ప్రభుత్వం చేనేత కార్మికులకు చేయూత అందించడానికి " నేతన్న భరోసా " కార్యక్రమం ద్వారా ఇంట్లో మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి 200 యూనిట్లు కరెంటు ఇవ్వడం ద్వారా ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 15 వేల రూపాయలు భారం తగ్గుతుందని, అదేవిధంగా పవర్ లూమ్ మగ్గాలు ఉన్నవారికి నెలకి 500 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వడం గురించి చేనేత కుటుంబాలకు తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల. రాంబాబు, కృష్ణాజిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు , క్లస్టర్ ఇంచార్జ్ మోర్ల. శివ, ఎంపీటీసీ సభ్యురాలు రాజుల పాటి. అంకమ్మ, గ్రామ టిడిపి అధ్యక్షుడు కైతే పల్లి. శ్రీను బాబు , యూనిట్ ఇంచార్జ్ పరుచూరి. సురేష్, బూత్ ఇన్చార్జులు దివి సత్యనారాయణ, రాజులు పాటి జగదీష్, మాతాంగి గంగాధర్ రావు, టిడిపి నేతలు దేవా భక్తుల . గోపాలకృష్ణ , సమ్మిటి నరేష్, ఆలపాటి రాజా, బాల సత్యనారాయణ, పడవ. బసవరావ్, తదితరులు పాల్గొన్నారు

## కొత్తవలసలో కార్డాన్ చర్చ్



సీతంపేట ఆగస్ట్ 8(ఎల్లో సింగం) మండలంలోని దోనుబాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గలకొత్తవలస గ్రామంలో ధోనుబాయి ఎస్సై షేక్ మస్తాన్ ఆధ్వర్యంలో కార్డాన్ చర్చ్ నిర్వహించారు. గ్రామంలో చుట్టూ క్షుణంగా ఇంటింటికి వెళ్లి తనిఖీలు చేపట్టారు. నాటు తుపాకీలుంటే స్టేషన్ కు అందించాలన్నారు. లేకుంటేశాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు తుపాకీలుఉపయోగించకూడదని చెప్పారు. ప్రజలకు దీనిపై అవగాహన కల్పించారు.దానిలో భాగంగా సైబర్ నేరాల గురించి అవగాహన ప్రజలకు దీనిపై అవగాహన కల్పించారు.దానిలో భాగంగా సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. నాటుసారా నిర్మూలనకు మీరంతా సహకరించాలని కోరారు.ఆయనతో పాటుఎస్ఐ త్రినాధరావు, తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే దగ్గుపాటిపై ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం

**- దీని వెనుక ఎవరన్నారో నిగ్గుతేలుస్తాం.. అర్బన్ టీడీపీ నాయకులు**

**- ఆ మహిళను పోలీసులు విచారించాలి**

**- నా పేరు చెప్పి బెదిరిస్తే.. ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్యే చాలాసార్లు చెప్పారు**

**- రాజకీయ పబ్బం కోసం ఇలా చేస్తున్న వారు మూల్యం చెల్లించుకుంటారు**




అనంతపురం ఎల్లో సింగం ప్రతినిధి

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేయిస్తున్నారని టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్బన్ టీడీపీ కార్యాలయం తెలుగుయువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీన రసింహలు టీడీపీ నాయకులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యేకి ఎలాంటి సంబంధం లేని విషయాల్లో ఆయన పేరు వాడుతూ గత కొన్ని రోజులుగా రాజకీయ కుట్రలు చేస్తున్నారన్నారు. నిన్నటి రోజున ఓ మహిళ తమ స్థలం వివాదంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన బంధువుల పేర్లు చెప్పడం సరైంది కాదన్నారు. ఆమెకు అధికారులు ఎవరూ న్యాయం చేయకపోతే ఎమ్మెల్యే వద్దకు వచ్చి ఉంటే దానిపై కచ్చితంగా స్పందించేవారన్నారు. కానీ ఎవరో సబ్ రిజిస్ట్రార్ చెప్పారని ఎమ్మెల్యే, ఆయన వర్గీయుల పేర్లు ఎలా చెబుతారన్నారు. తన పేరు చెప్పి బెదిరిస్తే నా దృష్టి తీసుకురావాలని.. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి చాలా వేదికలపై చెప్పారని గుర్తు చేశారు. ఒకవేళ సబ్ రిజిస్ట్రార్ అలా చెప్పి ఉంటే ఎందుకు ఎమ్మెల్యే వద్దకు రాలేదని.. లేదా పార్టీ పెద్దలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు పార్టీ పెద్దలకు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. ఆమె వెనుక కొందరు . ఇలాంటి మాటలు మాట్లాడించారన్నారు. పోలీసులు వెంటనే ఆమెను విచారించి..దీని వెనుక ఎవరున్నారో బయటపెట్టాలని టీడీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఇన్ని రోజులుగా ఇలాంటి దుష్ప్రచారం చేయిస్తూనే ఉన్నారని.. ఇక మీదట ఇలాంటి వాటిని ఉపేక్షించమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈడిగ నాగభూషణం, రూపనగుడి రవి రాయల్, జయరాం నాయక్, కంటాదేవి, సుంకన్న, చందు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తాం

**-రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**-నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరణ**



ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు. శుక్రవారం టెక్కలి నియోజకవర్గం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతలు స్వీకరించారు.ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని వినతులు అందాయి. నూతన ఫించన్లు మంజూరు చేయాలని, నూతన గృహాలు మంజూరు చేయాలని ప్రజల నుంచి పెద్దఎత్తున వినతులు అందుతున్నాయి.త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని ప్రజలకు వివరించారు.ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి త్వరితగతిన ప్రజలకు మేలు చేసేవిధంగా సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విధులలో అలసత్వం లేకుంగా అధికారులు పనిచేయాలని సూచించారు.

## సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించాలి



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 8 ఎల్లో సింగం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండలం రుద్రంపూర్ నా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ రజాక్ సూచన మేరకు రుద్రంపూర్ సివిల్ డిపార్ట్మెంట్ నందు సింగరేణి వ్యాప్తంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగింది సివిల్ డిపార్ట్మెంట్ డివైస్ సి రాజారాం సార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమం సివిల్ డిపార్ట్మెంట్ ఫిట్ సెక్రటరీ మల్లికార్జున్ ఆధ్వర్యంలో మరియు టి వెంకటేశ్వర్లు బాబు శ్రీపాల్ రెడ్డి భానుకమల్ ఐ శ్రీనివాస్ తాళ్లూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది

## ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేడుకలకు ఆదివాసులందరూ తరలిరావాలని ఏపీ ఆదివాసీ జేఏసీ పిలుపు



దేవీపట్నం, ఆగస్టు 8. ఎల్లో సింగం ప్రతినిధి

ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ మాట్లాడుతూ.... అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం నియోజకవర్గం,దేవీ పట్నం మండలం,ఇందుకూరు పేట గ్రామంలో ఉన్న స్త్రీ శక్తి భవనం పక్కనున్న ఆదివాసీ భవనం స్థలంలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆదివాసి పెద్దలతో జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. అనంతరం అధికారికంగా మీటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు గ్రామ పెద్దలు,ఆదివాసి సంఘాల నాయకులు,ఆదివాసి ఉద్యోగులు,ఉద్యోగ సంఘాల నాయకులు,ఆదివాసీ ప్రజా ప్రతినిధులు,మహిళలు,యువతీ యువకులు మొదలైన ఆదివాసి పెద్దలందరూ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.అధికారికంగా నిర్వహించే ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఈ కార్యక్రమానికి దేవీపట్నం మండలంలో ఉన్న ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా వారందరికీ దేవీపట్నం మెజిస్ట్రేట్,తహసిల్దార్ కరక సత్యనారాయణ ప్రత్యేకంగా ఆహ్వానం పలుకుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆదివాసి జేఏసీ నాయకులు కారం రామన్న దొర,అర గంటి వీరభద్ర రెడ్డి,యలగాడ నాగేశ్వరరావు,మడి మురళి దొర,పండ ఏడుకొండలు దొర,కలుం సూర్య ప్రకాష్ దొర,కారం రంగారావు దొర,మడకం బంగారు బాబు,దూసరి కనకదుర్గ మొదలైన వారు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల రక్షణ సమాజ భాద్యత... ఘనంగా రక్షా బంధన్ వేడుకలు





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి...

ఆడబిడ్డల రక్షణ సమా జ బాధ్యతగా తీసుకు న్నప్పుడే పుట్టిన ప్రతి ఆ డబిడ్డ వృద్ధిలోకి వస్తుం దని బొబ్బిలి ఎస్టీవో పి. వి. పద్మనాభం అన్నా రు. కారుణ్య మరియు రోటరీ ఆధ్వర్యంలో బొబ్బిలి గిరిజన సం క్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకల ను కారుణ్య సంస్థ చైర్మ న్ జె సి రాజు నిర్వహిం చారు.ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతు న్న బాలికలు రోటరీ ప్రతి నిధులకు రాఖీలు కట్టగా 320 మంది విద్యార్థుల కు మిఠాయిలు తినిపిం చి పంపిణీ చేశారు. అనంతరం జె సి రాజు మాట్లాడుతూ రక్షా బంధన్ నేపథ్యంలో ఆడబిడ్డలపై లైంగిక వేధింపులు అరికట్టిన ప్పుడే రక్షా బంధన్ కు సార్ధకతని అన్నారు.ఆడ పిల్లలపై లైంగిక దాడి జరిగినప్పుడు అరవాలి, పరుగెత్తాలని చెప్పాలని అన్నారు.ప్రతి బాలిక చ దువుకోవాలని తెలియ జేశారు. తల్లిదండ్రుల మాటను వినాలని ప్రతి పనిలో తల్లిదండ్రులను గుర్తించుకోవాలని అన్నా రు.ఈ కార్యక్రమంలో రోటరీ పూర్వ అధ్యక్షు లు సింద్రీ శ్రీనివాసన్, సభ్యులు జయప్రకాష్ సిబ్బంది,చిన్నారి ఇ వాంజిలిన్,బాలికలు పాల్గొన్నారు.

## మీ సేవలు అమోఘం... తాసిల్దార్లు కార్యాలయ సిబ్బంది

**-బదిలీపై వెళుతున్న సబ్ కలెక్టర్ కల్పశ్రీ**

**-ఆత్మీయ సభలో తాసిల్దారులు, కార్యాలయ సిబ్బంది.**




రంపచోడవరం ఆగస్టు 8 (ఎల్లో సింగం ప్రతినిధి):

సబ్ కలెక్టర్ గా పనిచేయుచున్న కె.ఆర్ కల్పశ్రీ ఐ ఏ ఎస్ వారు బదిలీపై వెళ్తున్న సందర్భంగా సబ్ కలెక్టర్ వారి కార్యాలయం నందు ఆత్మీయ వీడ్కోలు సభ ఏర్పాటు చేసియున్నారు. సదరు కార్యక్రమం నందు రంపచోడవరం డివిజన్ నందు గల అందరు తహసీల్దార్ లు, మరియు కార్యాలయ సిబ్బంది, మరియు రంపచోడవరం డివిజన్ఏ పి ఆర్ ఎస్ ఏ అసోసియేషన్ సభ్యులు అందరు పాల్గొని సబ్ కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించియున్నారు. సదరు కార్యక్రమంలో తహసీల్దార్ లు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ వారిని ఘనంగా సత్కరించియున్నారు. సదరు కార్యక్రమంలో తహసీల్దార్ లు మాట్లాడుతూ సబ్ కలెక్టర్ వారు జాయిన్ అయినప్పటి నుండి ఏజెన్సీ ప్రాంతానికి వారు చేసిన సేవలను కొనియాడియున్నారు.

# చంద్రబాబు పాలనలో బిసి లకు స్వర్ణయుగం : లుక్కా

**విజయవాడ,** (ఎల్లో సింగం)
జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ బీసీ లలో గౌడ కులస్తులకు ఎన్నికల్లో హామీలో భాగంగా మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తాన్న హామీని నిలబెట్టుకున్నారని, అలాగే బారుషాపుల్లో కూడా 50 శాతం సబ్సిడీ ఫీజుతో కేటాయిస్తానని తీసుకున్న నిర్ణయం పై లుక్కా హర్షం వ్యక్తం చేశారు. బీసీలలో చేనేత కళాకారులకు ఎన్నికల హామీలో భాగంగా చేతి మగ్గం నేసే వారికి 200 యూనిట్లు కరెంటు ఉచితంగా, మిషన్తో మగ్గం నేసే వారికి 500 యూనిట్లు ఉచితంగా మరియు ఆర్థిక సహాయం కింద ప్రతి చేనేత కళాకారుని కుటుంబానికి 25 వేల రూపాయలు చొప్పున ఇస్తానని ప్రకటించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు. బీసీలలో నాయి బ్రాహ్మణులకు ఎన్నికల హామీల్లో భాగంగా వారి బార్బర్ షాప్ లకు 200 యూనిట్ ఉచితంగా కరెంటు, ప్రతి దేవాలయ కమిటీలో ఒక నాయి బ్రాహ్మణుడు ఉండేవిధంగా చర్యలు తీసుకొని అమలుపరుస్తున్నారన్నారు. బెస్త అగ్నికుల క్షత్రియులకు సముద్రంలో వేట ఆపిన సమయంలో ప్రతి కుటుంబానికి 20,000 చొప్పున చేపల వేటాడే వారికి ఆర్థిక సహాయం ఇప్పటికే అందజేయడం జరిగిందన్నారు. జగన్ రెడ్డి పాలనలో బీసీలకు అందవలసిన పథకాలన్నీ అటకెక్కించాడని,గత ఐదు సంవత్సరాలు బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బ తిన్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో గత చంద్రబాబు గారి ప్రభుత్వం లో బీసీలకు ఇచ్చిన 34 శాతం రిజర్వేషన్లలో 10 శాతం తగ్గించి, కేవలం 24% రిజర్వేషన్లతో ఎన్నికలు జరిపాడని, దీని వలన రాష్ట్రంలో దాదాపు 16,300 మంది బీసీలకు రాజకీయ నాయకత్వం రాకుండా అడ్డుకున్నాడని విమర్శించారు.మరల ఇప్పుడు చంద్రబాబు గారి పాలన లో, అసెంబ్లీ సాక్షిగా బీసీలకు తిరిగి 33 శాతం రిజర్వేషన్లు కల్పించి బీసీల రాజకీయ అభివృద్ధికి బాటలు వేశారన్నారు.జగన్ రెడ్డి హయాంలో మద్యం దుకాణాలు ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పి, దాని ముసుగులో వేల కోట్ల రూపాయలు దోచుకుని, నాసిరకం మద్యం సరఫరా చేసి, పేదవారి ఆరోగ్యాలతో ఆడుకుని,నాసిరకం మద్యం సరఫరా చేసి, పేదవారి ఆరోగ్యాలతో ఆడుకుని, వారి కుటుంబాలను రోడ్డుపాలు చేశాడని విమర్శించారు. మద్యం స్కామ్




లో బిగ్ బాస్ జగన్ రెడ్డి అని, త్వరలోనే తాడేపల్లి తలుపులు బద్దలు అవుతాయని, పేదవారి రక్తం తాగిన జగన్ రెడ్డి ఇలాంటి నరరూప రాక్షసుడు త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.

# క్షేత్ర స్థాయిలో కలెక్టర్ ప్రజలతో ముఖాముఖి

**- పెన్షన్ పంపిణీలో లోపాలపై ప్రజా స్పందన పై క్షేత్ర స్థాయిలో పరిశీలన**
**- ప్రజలతో మమేకంగా పనిచేయాలని సచివాలయ సిబ్బందికి సూచన**
**- కలెక్టర్ పి ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,** (ఎల్లో సింగం)
రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటవ తేదీన అర్హత కలిగిన లబ్దిదారులకు వారి నివాసాల వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేసేందుకు కట్టుబడి ఉందని, ఈ కార్యక్రమం ప్రజల సంతృప్తికి దోహదపడేలా కార్యకలాపాలు నిర్వహించాలని పెన్షన్ పంపిణీ అధికారులకు (వార్డు, వాలంటీర్ స్థాయి అధికారులు) జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. 49వ వార్డులో పెన్షన్ పంపిణీ ప్రక్రియపై స్వయంగా సమీక్షించేందుకు కలెక్టర్ గారు శుక్రవారం సాయంత్రం లబ్ధిదారులను మరియు స్థానిక ప్రజలను ప్రత్యక్షంగా కలసి, వారి అభిప్రాయాలు స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఇటీవలి బదిలీల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను అనుసరించి పలువురు సచివాలయ సిబ్బందిని బదిలీ చేసిన సంగతి తెలిసిందే అన్నారు. కొత్త ప్రదేశాల్లో విధులు ప్రారంభించిన వారు స్థానిక ప్రజలతో మమేకంగా పనిచేయాలని, వారినీ అర్థం చేసుకుని, సేవలందిం చడంలో తగిన ప్రాధాన్యత చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తల్లికి వందనం, పింఛను , రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు మొదలైన పథకాలు అందలేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రావడం జరిగింది. ఆయా ఫిర్యాదులను తక్షణమే స్వీకరించి, వాటి యధార్ధ స్థితిని పరిశీలించి నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆగస్టు ఒకటవ తేదీన సింహాచలం నగర్ 49వ వార్డులో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించిన సందర్భంగా, ఫిర్యాదులు వచ్చే అవసరం లేకుండా ముందుగానే సమస్యలను గుర్తించి పరిష్కరించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించడంలో జాప్యం చోటుచేసుకోకూడదని స్పష్టం చేశారు. కలెక్టర్ పి. ప్రశాంతి పి ప్రశాంతి మాట్లాడుతూ, సచివాలయ సిబ్బంది ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి అర్హత కలిగిన లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు శాతం నూరు అందాల్సిన బాధ్యత తమపై ఉందని కలెక్టర్ గుర్తు చేశారు. అలాగే, పౌర సేవల నాణ్యతను పెంపొందించేందుకు %×ఎ=ా% (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా, పారదర్శకంగా, సమర్థంగా పౌర సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట క్షేత్ర స్థాయిలో పర్యటించినా ఆర్ ఎమ్ సి అధికారి శైలజవల్లి, డీ ఆర్ డి ఎ పిడి ఎన్ వి వి ఎస్ మూర్తి, పి డి వో లు పాల్గొన్నారు.

# స్వీట్స్ అండ్ బేకరీస్ పై తనిఖీలు



**తిరుపతి,** (ఎల్లో సింగం)
ఆంధ్ర ప్రదేశ్ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ వీరపాండ్య ఐఏఎస్ మరియు లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ వారి ఆదేశాల మేరకు ఈరోజు అనగా ఆగస్టు 8 వ తారీకు తిరుపతిలో పరిధిలో స్వీట్స్ అండ్ బేకరీస్ పై జాయింట్ కంట్రోలర్ మరియు లీగల్ మెట్రాలజీ అధికారులు ఆధ్వర్యంలో 17 బృందాలుగా ఏర్పాటు చేసి 35 వివిధ రకాల స్వీట్స్ బేకరీస్ దుకాణాల యందు తనిఖీలు చేపట్టబడ్డాయి ఈ తనిఖీలలో భాగంగా 31 ఆహార పదార్థాలను శాంపుల్స్ గా సేకరించి విశ్లేషణ నిమిత్తం లాబరేటరీ పంపడమైనది ఎఫ్ఎస్ఎస్ఐ లైసెన్స్ నిబంధన ఉల్లంఘించి మరియు పరిశుభ్రత పాటించని రేణిగుంట యందు ఉన్న ఎఫ్బి ఫుడ్ ఫైనాన్స్ బేకరీ ఫుడ్స్ కి నోటీసు ఇచ్చి ఫీజ్ చేయడమైనది అలాగే టూటీ ఫ్రూటీ తయారీని పరిశుభ్రత లేని కారణంగా కేసు నమోదు చేయడమైనది. ఈ తనిఖీలలో భాగంగా సుమారు 75 కేజీలు ఎక్స్పైరీ మరియు పాడైన ఆహార పదార్థాలను సీజ్ చేసి ధ్వంసం చేయడమైనది ఆహార నమూనా పరీక్ష ఫలితాలు వచ్చిన వెంటనే చట్టపరమైన చర్యలు చేపట్టబడును ఈ తనిఖీలలో వివిధ జిల్లాల ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ అధికారులు ఆహార భద్రత కల్తీ నిరోధక అధికారులు లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తిరుపతి జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జీ వెంకటేశ్వరరావు మరియు స్టేట్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ అండ్ పూర్ణచంద్రరావు తెలియజేశారు

# మున్సిపల్ వర్కర్స్ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి

**-55 వ డివిజన్ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా**

**విజయవాడ,** (ఎల్లో సింగం)
పారిశుధ్య కార్మికుల జీతాలు 26 వేల రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధ రాజా అన్నారు. శుక్రవారం ఉదయం 55వ డివిజన్ సానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, నిత్యవసరాలను చెల్లించుకోవాలంటే జీతాల మీద ఆధారపడి జీవించే పారిశుధ్య కార్మికులు చాలీచాలని జీతాలతో చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండానే అరకొర జీతాలతో పనిచేస్తున్న వీరికి మరోపక్క పని భారం కూడా



పెరిగిపోయి అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ కనీస వేతనం అమలుపరచకపోవటం దుర్మార్గమని కనీస వేతనం అమలుపరచకపోవటం దుర్మార్గమని అన్నారు. తక్షణం జీతాలు పెంచి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, ఏఐటీయూసీ నాయకులు పగిడి కత్తుల రాము, మురుగేషన్ రాము యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలి

**గుంటూరు,**(ఎల్లో సింగం)
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.



శుక్రవారం అరండల్ పేట, వసంతరాయపురం, మల్లికార్జున పేట, శ్రీనగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం జరిగితే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు.రోడ్లు, డ్రైన్లపై ఆక్రమణల తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.

# చంద్రగిరి నియోజకవర్గంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

- చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి, పాకాల, రామచంద్రాపురం, చంద్రగిరి, చిన్నగొట్టుగల్లు, యర్రావారి పాలెం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 23 లక్షల 17 వేల 298 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ ఎమ్మెల్యే
- కష్టకాలంలో మా కుటుంబాన్ని ఆదుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిపిన బాధితులు.

తిరుపతి రూరల్ ఆగస్టు 8/ఎల్లో సింగం

తిరుపతి రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, చిన్నగొట్టుగల్లు, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 23 లక్షల 17వేల 298 రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అనారోగ్య, ఇతర సమస్యలతో బాధపడుతున్న వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత ఎమ్మెల్యే కష్టకాలంలో



మా కుటుంబాన్ని ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ కోట దుర్గమ్మను దర్శించుకున్న సబ్ కలెక్టర్



సీతంపేట ఆగస్ట్ 8(ఎల్లో సింగం)

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిపాలకొండ ప్రజల ఇలవేల్పు శ్రీ కోట దుర్గమ్మ తల్లి వారి సేవలోశ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు ఆలయ మర్యాదలతో కార్య నిర్వహణ అధికారి వి విసూర్యనారాయణ ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీప్రసాద్ శర్మస్వాగతం పలికారు అనంతరము అమ్మవారి చిత్రపటాన్నిబహుకరించారు ఆలయ అభివృద్ధి పనులను వివరించారు.

## హజ్ యాత్రికులకు ఒక్కొక్కరికి లక్ష ఆర్థిక సహాయం మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

## తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్

హైదరాబాద్ నుండి వచ్చిన హజ్ యాత్రికులకు ఇచ్చిన మాట ప్రకారంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుందని షేక్.అబ్దుల్ అజీమ్ పేర్కొన్నారు.హజ్ యాత్ర కొరకు 2025 వ సంవత్సరంలో 72 మంది విజయవాడ ఎంబర్కేషన్ కేంద్రాన్ని మొదట ప్రాధాన్యతగా ఎన్నుకున్నారు.యాత్రికులు తక్కువగా ఉండడంతో విజయవాడ నుండి విమాన సర్వీసు రద్దు చేయడం జరిగింది అందువల్ల వారంతా హైదరాబాద్ నుండి వెళ్లి యాత్రను పూర్తి చేసుకుని వచ్చారు వారందరికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం గా ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిందని తెలిపారు.2026



వ సంవత్సరంలో హజ్ యాత్రకు వెళ్ళేవారు విజయవాడ నుండి వెళ్తే వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తారని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని తెలిపారు.ముస్లింల గురించి ఆలోచించే ఏకైక నాయకుడు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారని గతంలో ఉన్న ఏ ముఖ్యమంత్రి కూడా ముస్లింల అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచించిన దాఖలాలు లేవు అని తెలిపారు. చంద్రబాబు నాయుడు గారు మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎంతోమందికి రుణ సౌకర్యాలు కల్పించి.వారికి సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవడం జరిగిందని తెలిపారు ఇమామ్,మోజన్ లకు వేతనాలు మరియు విదేశీ విద్య కింద బాగా చదువుకొనే విద్యార్థులకు స్కాలర్షిప్లు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కుతుందని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్.అబ్దుల్ అజీమ్ తెలిపారు.

## అంకితభావంతో పనిచేసి సంస్థ పురోభివృద్ధిలో భాగస్తులవ్వాలి చీఫ్ విజిలెన్స్ బాదావత్ వెంకన్న



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 8 ఎల్లో సింగం ప్రతినిధి:

బొగ్గు గ్రేడ్ లను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేయాలనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్) చీఫ్ విజిలెన్స్ అధికారి బాదావత్ వెంకన్న అన్నారు. శుక్రవారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఆయన పర్యటించారు. సింగరేణి నందు బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా కొత్తగూడెం ఏరియాను సందర్శించడంతో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు పూల మొక్క, శాలువాతో ఘనంగా స్వాగతించారు. కొత్తగూడెం ఏరియాలోని కిష్టారం ఓసి, జెవిఆర్ ఓ.సి, జెవిఆర్ సి.హెచ్.పి, కొత్తగూడెం జిఎం కార్యాలయం నందు వివిధ విభాగాధిపతులతో బాదావత్ వెంకన్న సమీక్ష నిర్వహించారు..

## హజ్ యాత్రికులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వరాల జల్లు

### గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్.జానీ బేగం

హజ్ యాత్రికులకు 72 మందికి 72 లక్షలు మంజూరు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది హజ్ వెళ్లి తిరిగి వచ్చిన యాత్రికులకు72 లక్షలు ఇచ్చి మాట నిలుపుకున్న ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు 2026 హజ్ కు విజయవాడ నుంచి వెళ్లేవారు అందరికీ ఒక్కొక్క లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని కూటమి ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని గతంలో మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చినగతంలో మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక తెలుగుదేశం పార్టీకి దక్కుతుంది దేశంలో ఎక్కడా లేని విధంగా మైనార్టీలకు మసీద్ మరమ్మత్తులకు ఇమాము,మౌజన్ లకు గౌరవ వేతనాలు ఇచ్చిన ఘనత కూడా నారా చంద్రబాబు బాబు గారికి దక్కుతుందని అంతేకాకుండా మసీదులు, దర్గాలు,బరేలి గ్రౌండ్స్ కి లోన్ల మరియుఅనేక సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని జానీ బేగం అన్నారు.ముస్లిం అంతా చంద్రబాబు నాయుడు గారికి మరియు కూటమి ప్రభుత్వం కి కృతజ్ఞతలు తెలుపుతున్నారని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు..



## వరలక్ష్మి వ్రతం సంప్రదాయంగా నిర్వహించిన టిడిపి రాష్ట్ర నాయకులు జగన్నాథం

తిరుపతి ఆగస్టు 8/ఎల్లో సింగం

వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించిన రాష్ట్ర బీసీ నాయకులు జగన్నాథం కుటుంబ సమేతంగా నిర్వహించారు ఆనవాయితీగా వస్తున్న కారణంగా మహిళల కు పసుపు కుంకుమ బోధరం చీర జాకెట్లు పండ్లుఆనవాయితీగా వస్తున్న కారణంగా మహిళల కు పసుపు కుంకుమ బోధరం చీర జాకెట్లు పండ్లు 100 మంది కి తిరుపతి ప్రజలు అందురు సుక సంతోషలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారూ బిసి సాధికార కమిటీ రాష్ట్ర నాయకులు జగన్నాథం వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు



# ఆదివాసుల హక్కులు, సంస్కృతి, మనుగడకు పోరాటం

దేవీపట్నం ఆగస్టు 8 (ఎల్లో సింగం ప్రతినిధి)
ప్రపంచవ్యాప్తంగా 80 దేశాల్లో సుమారు 40 కోట్ల మంది ఆదివాసులు జీవిస్తున్నారు. భారత దేశంలో 705 ఆదివాసీ తెగల్లో సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆదివాసుల రాజ్యాంగ హక్కులను గుర్తించడానికి నిరాకరిస్తున్నది. అడవులపై ఆదివాసులు సాధించిన హక్కులను తొలగించి బడా కార్పొరేట్ కంపెనీలకు ప్రవేశం కల్పిస్తున్నది. ప్రపంచ ఆదివాసుల అస్తిత్వాన్ని రక్షించాలంటే వారికి రాజ్యాంగ పరమైన హక్కులు వుండాలి. అడవిపై పూర్తి హక్కులు వుండాలి. వీటితో పాటుగా వారి భాష, సంస్కృతి రక్షణకు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం వేదిక మీద నినదించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**జీవో నంబర్ 3 ప్రాధాన్యత**

భారత రాజ్యాంగం 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకు అడవులు, భూములపై అధికారాలు కల్పించింది. షెడ్యూల్ ప్రాంతంలో ఆర్టికల్ 30,32,34 ప్రకారం ఎంఎల్ఏ, ఎంపీ స్థానాలు, పీసా చట్టం ప్రకారం సర్పంచ్, ఎంపిపి స్థానాలలో ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్ కల్పించింది. రాజ్యాంగం కల్పించిన హక్కులకు అనుగుణంగా ఆదివాసీ ప్రాంతాల్లో 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. జీవో నెం.3 స్థానంలో ఏజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. కోర్టుల జోక్యం లేకుండా చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీ షెడ్యూల్ ప్రాంతంలో జీవో సంబర్ 3 చట్టబద్ధత ఉండగా 19 శాఖల్లో 36 రకాల ఉద్యోగాలు ఆదివాసీలకు హక్కుగా పొందేవారు. 2020లో సుప్రీంకోర్టు జీవో నంబర్ 3 రద్దు చెయ్యడంతో ఏజెన్సీలో హక్కుగా పొందే ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయి. జీవో నంబర్ 3 చట్టబద్ధత ఉండగా ఏజెన్సీ ప్రాంతాల్లో కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ పేరుతో వందలాది పోస్టులు ఆదివాసీ యేతరులు లబ్ధి పొందారు. జీవో నంబర్ 3 రద్దు అనంతర కాలంలో సచివాలయం, మెడికల్, విద్యాశాఖ, ఐసిడిఎస్, ఏకలవ్య స్కూలు, పాడేరు మెడికల్ కాలేజీ పోస్టుల నియామకంలో ఆదివాసులకు 6 శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాసులు వందలాది ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మెగా డిఎస్సీ నోటిఫికేషన్లో ఆరు శాతం రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడంతో ఆదివాలకు తీవ్ర అన్యాయం జరిగింది. రాష్ట్ర ఏజెన్సీ ఐటిడిఎ పరిధిలో 766 ఉపాధ్యాయ పోస్టులు నోటిఫై చేస్తే ఆదివాసీలకు దక్కేది కేవలం 42 పోస్టులు మాత్రమే. ఆదివాసీ ప్రాంతాల్లో 94 శాతం నివాసం ఉన్న ఆదివాసులకు 6 శాతం పోస్టులు, నివాసం ఉన్న గిరిజనేతరులకు మాత్రం 94 శాతం పోస్టులు దక్కడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ సాధన కమిటీ, ఇతర ఆదివాసీ సంఘాల పోరాటంతో సిఎంఓ కార్యాలయంతో చర్చల అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ రివ్యూ సమావేశం అనంతరం ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేశారు. రంపచోడవరం, పార్వతీపురం మన్యం, పాడేరు ఐటిడిఎలో జీవో నంబర్ 3 చట్టబద్ధతపై ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో ఎజెన్సీలో 100 శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ నియామక చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేసింది. ప్రభుత్వం మాత్రం జీవో నంబర్ 3 చట్టబద్ధతకు మూడు ఆప్షన్లను పరిశీలిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఆదివాసీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగం కల్పిస్తేనే ఆదివాసులకు న్యాయం జరుగుతుందని మిగతా ఆప్షన్లైన యాభై, జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తే ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల హామీ ప్రకారం 100 శాతం ఉద్యోగ కల్పనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటన చేస్తూ%‘%మరోవైపు మెగా డిఎస్సీలో ఆదివాసులకు 6 శాతం రిజర్వేషన్ అమలుకు పూసుకుని ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేస్తున్నది. మెగా డిఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత పోస్టులు మినహాయించాలని ఏజెన్సీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తూ పోరాడుతున్నది.

**ఎఎస్ఆర్ జిల్లా: ఆదివాసులు అత్యధికంగా నిర్వాసితులు అవుతున్న ప్రాంతం**

దేశంలోకెల్లా అత్యధిక మంది ఆదివాసులను జల సమాధి చేస్తున్న జిల్లాలో అల్లూరి సీతారామరాజు జిల్లా మాత్రమే. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో 9 మండలాలలోని 270 గ్రామాలలో సుమారు 2.50 లక్షల మంది ఆదివాసులు జల సమాధి అవుతున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం, పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం నిర్వాసితుల సమస్యలను గాలికొదిలేశాయి. ఆదివాసుల అడవులను అదాని పరం చేస్తున్నాయి. అటవీ హక్కుల చట్టాన్ని బలహీన పరచి అల్లూరి సీతారామరాజు జిల్లా షెడ్యూల్ ప్రాంతంలో అపారమైన సహజ వనరులు ఉన్న అడవులను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతున్నాయి.

అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, విజయనగరం జిల్లాలకు చెందిన అనంతగిరి, కొయ్యూరు, చింతపల్లి, దేవరపల్లి, వేపాడ మండలాల్లో పెదకోట, గుజ్జేలి, చిట్టంపాడు, ఎర్రవరం, చింతలపూడి, మారికలో అదాని ఎనర్జీ, నవయుగ ప్రైవేట్ కంపెనీలకు హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన సుమారు 100 గ్రామాల్లో 10 వేల మంది ఆదివాసులు జలసమాధి అవుతున్నారు. సుమారు 7 వేల ఎకరాల ఆటవీ భూములు అదానీ ఎనర్జీ తదితర సంస్థలకు అప్పగించేందుకు రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యాన్ని 800 మెగావాట్ల నుండి 1800 మెగావాట్లకు, చింతలపూడి, మారిక మధ్యలో నిర్మాణ సామర్థ్యాన్ని 600 మెగావాట్ల నుండి 900 మెగావాట్లకు పెంచుతూ జీవో నంబర్ 51 జారీ చేసింది. ఆదివాసులకు నష్టం కల్గిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ గిరిజన సంఘం పోరాడుతున్నది. పీసా గ్రామసభ ఆమోదం లేకుండా 1/70, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించి షెడ్యూల్ ప్రాంతంలో ప్రైవేట్ కంపెనీలకు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ ఒప్పందాలకు అనుమతినిచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులకు నష్టం కలిగిస్తున్న జీవో నంబర్ 51 రద్దు చేయాలని, 1/70, అటవి హక్కుల, పీసా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేస్తున్నది. దేవరాపల్లి మారిక గిరిజన సబ్ ప్లాన్ ప్రాంతంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణంపై 2013 భూసేకరణ చట్టాన్ని ఉల్లంఘించి ఆదివాసుల ఆమోదం లేకుండా ముందుకెళు



తున్నది. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం వెంటనే ఆపాలని ఆదివాసి గిరిజన సంఘం పోరాటం చేస్తున్నది.దేశంలో ఆదివాసీ ప్రాంతాల్లో ఆయుధ కర్మాగారం, ఏనుగుల కారిడార్లు, వన్యప్రాణుల పార్కులు, టైగర్ జోన్లు ఏర్పాటు చేస్తూ వేలాది ఎకరాల అటవీ భూములను సేకరించి లక్షలాది మంది ఆదివాసులను అడవి నుండి గెంటివేస్తున్నది. బొగ్గు, బాక్సైట్ తదితర మైనింగ్ తవ్వకాల కోసం కేంద్ర బిజెపి ప్రభుత్వం లక్షలాది ఎకరాల అటవీ భూములను ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేసి లక్షలాది మంది ఆదివాసులను నిర్వాసితులు చేస్తున్నది.

**జనగణనలో ఆదివాసులకు ప్రత్యేక కాలమ్ వుండాలి**

దేశవ్యాప్తంగా ఆదివాసులు సుమారు 10 కోట్ల మంది జీవిస్తున్నారు. కేంద్రం చేపట్టే జనగణన ఎన్యూమరేషన్ లెక్కింపులో ఆదివాసులకు ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చెయ్యాలి. ఎన్యూమరేషన్ పత్రాల్లో ప్రస్తుతం పేర్కొన్న అరు మతాలతోపాటు ఆదివాసీ ఎస్టీ మత విశ్వాసం పేరిట కాలమ్‌ను పొందుపరచాలి. ఆదివాసుల ప్రజాస్వామిక, రాజ్యాంగపరమైన హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలి.

**అటవీ హక్కుల చట్టాన్ని బలహీనపరచి కార్పొరేట్ సంస్థలకు అప్పగింత**

భారతీయ అటవీ చట్టం 1927 ఆదివాసీలు, అటవీ వాసులను ఆక్రమణదారులుగా ముద్ర వేయడం ద్వారా అడవి ఆక్రమణకు వలసవాద విధానాన్ని చట్టబద్ధం చేసింది. అటవీ హక్కుల చట్టం-2006 ప్రవేశికలో పేర్కొన్నట్లుగా, ఈ 'చారిత్రక అన్యాయాన్ని' కనీసం పాక్షికంగా పరిష్కరించడానికి వంద సంవత్సరాలు పట్టింది. అయితే పెట్టుబడిదారీ, నయా ఉదారవాద విధానాల కింద అన్నింటి కంటే ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ పదేళ్ల పాలనలో అటవీ హక్కుల చట్టాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాయి. ఈ చట్టం అమలు చాలా పేలవంగా ఉంది. ఎందుకంటే ఇది అడవులను, అటవీ సంపదను కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించడానికి ప్రధాన అవరోధంగా పరిగణించబడుతుంది.వంద సంవత్సరాలు పట్టింది. అయితే పెట్టుబడిదారీ, నయా ఉదారవాద విధానాల కింద అన్నింటి కంటే ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ పదేళ్ల పాలనలో అటవీ హక్కుల చట్టాన్ని అనేక విధాలుగా బలహీనపరిచాయి. ఈ చట్టం అమలు చాలా పేలవంగా ఉంది. ఎందుకంటే ఇది అడవులను, అటవీ సంపదను కార్పొరేట్ ప్రయోజనాలకు అప్పగించడానికి ప్రధాన అవరోధంగా పరిగణించబడుతుంది.

ఏప్రిల్ 2025 నాటికి, వ్యక్తిగత అటవీ హక్కుల గుర్తింపు కోసం చేసిన 49 లక్షలకు పైగా క్లెయిమ్‌లలో, సగం కంటే తక్కువ, అంటే 23.8 లక్షలు (49 శాతం) ఆమోదించబడినట్లు కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ చూపిస్తున్నది. కమ్యూనిటీ అటవీ క్లెయిమ్‌ల కోసం 2.09 లక్షల క్లెయిమ్‌లు చేయబడ్డాయి. కానీ 1.21 లక్షలు మాత్రమే ఆమోదం పొందాయి. తిరస్కరించిన వాటిలో ఎక్కువ, క్లెయిమ్‌దారులకు సరైన చట్టపరమైన పరిష్కార విధానాలు లేకుండానే తిరస్కరించబడ్డాయి. విశ్లేషణ ప్రకారం 36.43 శాతం క్లెయిమ్‌లు తిరస్కరించబడ్డాయి. 14.45 శాతం ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్నాయి.

అటవీ హక్కుల చట్ట రాజ్యాంగ చెల్లుబాటుపై సవాలు చేస్తున్న కేసు ఇప్పటికీ సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఇది గిరిజనుల హక్కులపై కత్తిలా వేలాడుతోంది. దీనిని చాలా కాలం క్రితమే కొట్టివేయాల్సి ఉంది. కానీ ప్రభుత్వం స్వయంగా గిరిజనుల హక్కులను తొలగించాలని చూస్తోంది. ఈ కారణంగా, ప్రభుత్వం చట్టపరమైన సవాలును అస్సలు పట్టించుకోవడంలేదు. అటవీ భూమిని కార్పొరేట్లకు అప్పగిస్తున్నది. అడవులను ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తున్నది.

ఆగస్టు 2023లో పార్లమెంటుకు సమర్పించిన సమాచారం ప్రకారం, 2008 నుండి 3.9 లక్షల హెక్టార్ల అటవీ భూమిని 'ప్రాజెక్టులకు' మళ్లించారు. 2014లో బిజెపి ప్రభుత్వం ఏర్పడి మోడీ ప్రధాని అయినప్పటి నుండి మళ్లింపు అత్యధికంగా జరిగింది. దీనికి, మోడీ ప్రభుత్వం అటవీ సంరక్షణ చట్టాన్ని వేగంగా సరళీకరించడం సహాయపడింది. మైనింగ్, నీటిపారుదల, విద్యుత్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వంటి ప్రైవేట్ ప్రాజెక్టుల కోసం ఈ మళ్లింపులో ఎక్కువ భాగం జరిగింది. ఇందులో గత ఐదు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా ప్రైవేట్ మైనింగ్ కంపెనీలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు వంటి ప్రైవేట్ ప్రాజెక్టుల కోసం ఈ మళ్లింపులో ఎక్కువ భాగం జరిగింది. ఇందులో గత ఐదు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా ప్రైవేట్ మైనింగ్ కంపెనీలు 46,759 ఎకరాల అటవీ భూమిని మైనింగ్ కోసం మాత్రమే మళ్లించాయి. 2019 ఏప్రిల్ 1, 2025 మార్చి 31 మధ్య, పర్యావరణ మంత్రిత్వ శాఖ 17 రాష్ట్రాలకు అటవీ భూమిలో ఖనిజాలు, బొగ్గును తవ్వడానికి 179 అనుమతులను ఇచ్చింది. భారతదేశం అంతటా ప్రస్తుతం ఓపెన్ కాస్ట్ మైనింగ్ పద్ధతి వున్నది. ఈ పద్ధతిని "స్లాటర్ మైనింగ్" అని పిలుస్తారు. అటవీ భూమిని బదిలీ చేయడం గురించి మాత్రమే కాదు. ఇది చుట్టుపక్కల ప్రాంతాలలో భారీ కాలుష్యానికి కారణమవుతుంది. నీటి వనరులను దెబ్బ తీస్తుంది. నేల, చెట్లు, వృక్ష సంపదతో పాటుగా అన్ని జాతులు ప్రభావితమవుతాయి. దీనివల్ల ప్రతి ప్రాజెక్టుకు లక్షలాది చెట్లు నరికివేయబడతాయి. గిరిజన జనాభా గణనీయంగా ఉన్న ప్రాంతాలలో డెబ్బై శాతం మైనింగ్ జరుగుతుంది. అలాంటి ప్రాజెక్టులు అత్యంత హాని కలిగిస్తాయి. అటవీ హక్కుల చట్టం అమలులోకి వస్తే, అడవులను ప్రైవేట్ నియంత్రణకు అప్పగించడం మరింత కష్టమవుతుంది. అటవీ హక్కుల చట్టం అమలులో ఇదే ప్రధాన అడ్డంకి. రక్షిత ప్రాంతాల విస్తరణ ప్రభావిత కుటుంబాల చట్టపరమైన హక్కులను విస్మరిస్తుంది.

మోడీ ప్రభుత్వం చట్టవిరుద్ధమైన ప్రక్రియ ద్వారా 'రక్షిత' భూమి మొత్తాన్ని గణనీయంగా పెంచింది. 2006లో సవరించిన వన్యప్రాణుల రక్షణ చట్టంలోని సెక్షన్ 38(5) ప్రకారం, చట్టం కింద నియమించబడిన కమిటీలు శాస్త్రీయ అంచనా ద్వారా%‘%ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని ముఖ్యమైన వన్యప్రాణుల నివాస స్థలంగా ప్రకటిస్తే, ఆ ప్రాంత నిర్వహణ కోసం స్థానిక గ్రామ సభలను సంప్రదించాలి. అటవీ హక్కుల చట్టం ప్రకారం, హక్కులను గుర్తించడం ఒక షరతు. ఇంకా, పునరావాసం అవసరమని భావిస్తే, 2013 భూసేకరణ చట్టం ప్రకారం బాధిత కుటుంబాల సమ్మతితో పునరావాసం కల్పించాలి. ప్రభావితమైన పెద్ద ప్రాంతాలకు, అటవీ హక్కుల చట్టం ప్రకారం గ్రామసభ సమ్మతి అవసరం. అయితే, ఈ ప్రాంతాలలోని వర్గాల హక్కులను గుర్తించే చట్టాల యొక్క ఈ నిబంధనలన్నిటినీ మోడీ ప్రభుత్వం స్పష్టంగా ఉల్లంఘిస్తున్నది. ఉదాహరణకు, 2014లో రక్షిత ప్రాంతాల సంఖ్య దాదాపు 740గా ఉంది. దీని విస్తీర్ణం 161,081.622 కి.మీ. ఇది నవంబర్ 2023 నాటికి 175,169.422 కి.మీ కు (భారతదేశ భౌగోళిక ప్రాంతంలో 5.32 శాతం) విస్తరించి ఉన్న 1,014 రక్షిత ప్రాంతాలకు పెరిగింది. ఫిబ్రవరి 2025 నాటికి, ఈ సంఖ్య 1,022 రక్షిత ప్రాంతాలకు పెరిగిందని నివేదించబడింది. అందువల్ల, 2015 నుండి 2025 వరకు రక్షిత ప్రాంతాలు, కారిడార్‌ల కోసం కేటాయించిన మొత్తం అదనపు భూమి దాదాపు 16,000-17,000 కి.మీ. విస్తీర్ణంలో ఉన్నాయి. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసులకు అడవిపై హక్కుల రక్షణకై పోరాటానికి సన్నద్ధం కావాలి.వ్యాసకర్తలు:లోతారామారావు.కిల్లో సురేంద్ర,ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

# సంప్రదాయ వైద్యాల బలోపేతానికి కేంద్ర ప్రభుతం తీసుకొన్న చర్యలేంటి

# ఎంపి గురుమూర్తి

న్యూఢిల్లీ, (ఎల్లో సింగం)
ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హెూమియోపతి వంటి సంప్రదాయ ఆయుష్ వైద్య విధానాలను దేశవ్యాప్తంగా అభివృద్ధి చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై వివరాలు తెలుపాలని తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి కోరారు. సంప్రదాయ వైద్యాలను ఆధునిక వైద్యంతో కలిపి వాడటం ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోందని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా దీన్ని ప్రోత్సహిస్తోందని పేర్కొంటూ, ఈ రెండు విధానాలను సమన్వయం చేయడానికి క్లినికల్ ట్రయల్స్, శాస్త్రీయ పరిశోధనలు, విభిన్న వైద్య రంగాల మధ్య సమన్వయం, సహకారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, శాస్త్రీయ ఆధారాల లోపం వల్ల ఆయుష్‌కు విశ్వసనీయత పొందడంలో అడ్డంకిగా మారిందా వంటి విషయాల తోపాటుగా గత ఐదేళ్లలో ఆయుష్ పరిశోధన, క్లినికల్ పరీక్షల కోసం కేటాయించిన నిధులు గురించి వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య శాఖా సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ సమాధానం ఇచ్చారు.
ఆయుష్ వైద్యాన్ని అభివృద్ధి చేయడానికి వివిధ కార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల స్థాపన, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆయుష్ విభాగాల ఏర్పాటు, పాత ఆయుష్ ఆసుపత్రుల అభివృద్ధి తోపాటు కొత్త ఆయుష్ డిస్పెన్సరీల నిర్మాణం చేపట్టామని తెలియజేసారు. అలాగే 10,30,50 బెడ్లతో ఆయుష్ ఆసుపత్రుల స్థాపన, అవసరమైన మందుల సరఫరా, ప్రజారోగ్య కార్యక్రమాలు, మరియు ఆయుష్ విద్యా సంస్థల నిర్మాణం వంటి పనులు చేపడుతోందన్నారు. భారత ప్రభుత్వం ఆయుర్వేదం, సిద్ధ, యునానీ, హెూమియోపతి వంటి సంప్రదాయ వైద్య విధానాలు ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని పేర్కొన్నారు. ప్రోత్సహిస్తోందని తెలిపారు. దీనిలో పపంచ ఆరోగ్య సంస్థ కూడా ప్రోత్సహిస్తోందని తెలిపారు. దీనిలోభాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ సాంప్రదాయ వైద్య కేంద్రాన్ని జాంనగర్ లో స్థాపించిందన్నారు. అంతర్జాతీయ సహకార పథకం ద్వారా విదేశాల్లో ఆయుష్‌కు ప్రమోషన్, ఉత్పత్తుల ఎగుమతులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇప్పటివరకు 25 దేశాలలోని 15 ఆయుష్ అధ్యాపక స్థానాలతో, 52 ఆయుష్ సంస్థల మధ్య ఒప్పందాలు చేసుకున్నారని తెలియజేశారు. ఆయుష్ యొక్క పరిశోధనా మండళ్లు కేంద్ర ఆయుర్వేద శాస్త్ర పరిశోధనా మండలి, కేంద్ర యునానీ వైద్య పరిశోధనా మండలి, కేంద్ర హెూమియోపతి పరిశోధనా మండలి, కేంద్ర సిద్ధ వైద్య పరిశోధనా మండలి దేశంలోని ప్రముఖ వైద్య, శాస్త్రీయ సంస్థలతో కలిసి క్లినికల్ ట్రయల్స్ నిర్వహిస్తున్నాయని స్పష్టం చేశారు. ఎయిమ్స్, నిమ్హాన్స్, ఐఎల్‌బిఎస్, ఎసిటిఆర్‌ఈసి, ఐఐటీలు వంటి సంస్థలతో కలిసి సమగ్ర వైద్య విధానాలపై పరిశోధన జరుపుతున్నట్లు తెలియజేసారు. ఆయుష్



విధానాలు శాస్త్రీయ ఆధారాలతో నడుస్తున్నాయని, ఈ పరిశోధనల వివరాలు ఆయుష్ రీసెర్చ్ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో ఆయుష్ మంత్రిత్వ శాఖలోని పరిశోధనా మండళ్లు పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్, ఆయుష్ వైద్యం యొక్క ప్రభావశీలతను నిరూపించడానికి గణనీయమైన నిధులు ఖర్చు చేశాయని తెలిపారు. ఇందుకోసం గత అయిదు సంవత్సరాలలో ఈ సంస్థలకు రూ.3,665 కోట్ల నిధులు కేటాయించగా, అందులో దాదాపు రూ.3,572 కోట్లు వినియోగించారని పేర్కొన్నారు.

# వైద్య విద్యా ప్రమాణాలతో రాజీ పడలేము-జాతీయ వైద్య సంఘం

**- విదేశాల్లో చదివిన వారు ఆన్‌లైన్ చదువుకు బదులుగా ఆఫ్‌లైన్లో చదవాలి**
**-వైద్య విద్యా కాలాన్ని పొడిగించి క్లినికల్ విద్యను పూర్తి చేయాలని స్పష్టం చేసిన ఎన్ఎంసి**
**-ఇంటర్న్ షిప్ విషయంలో రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు వైద్య విద్యా ప్రమాణాలతో రాజీపడే విధంగా ఉన్నాయి**
**-హైకోర్టు ఉత్తర్వులపై రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచన**
**-విదేశీ వైద్య విద్యార్థుల ఇంటర్న్ షిప్‌పై రెండు తీర్పులిచ్చిన హైకోర్టు**
**-అదనపు సమయం మరియు స్పష్టత కోరుతూ రివ్యూ పిటిషన్ దాఖలు చేసిన రాష్ట్ర వైద్య సంఘం**

అమరావతి, (ఎల్లో సింగం)
విదేశాల్లో వైద్య విద్యనభ్యసించిన వారు(ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్స్) రాష్ట్రంలో ఇంటర్న్‌షిప్ చేయాల్సిన వ్యవధిపై రాష్ట్ర హైకోర్టు రెండు తీర్పులిచ్చిన నేపథ్యంలో స్పష్టత కోరుతూ రాష్ట్ర వైద్య సంఘం(ఎపి మెడికల్ కౌన్సిల్) గురువారం (ఆగస్టు 7) హైకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది.
ఎఫ్ఎంజిల ఇంటర్న్‌షిప్ కాలంపై రాష్ట్ర ప్రభుత్వ కోరిక మేరకు జాతీయ వైద్య సంఘం(ఎన్ ఎంసి) స్పష్టత ఇచ్చిన దరిమిలా ఎపిఎంసి రివ్యూ పిటిషన్ దాఖలు చేసింది. పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ కోరుతూ ఎఫ్ఎంజి (కట్టా వంశీ) హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై జులై 9న న్యాయస్థానం తీర్పునిచ్చింది. కిరిగిస్తాన్ యూనివర్శిటీలో వైద్య విద్యనభ్యసించిన కట్టా వంశీ పిటిషన్ పై తీర్పునిస్తూ%ౌ%ఆ విద్యార్థి చదువుకు సంబంధించి భారత రాయబార కార్యాలయం ఒక నెల రోజుల లోగా అధీకృత సమాచారం ఇవ్వకపోయినా ఆ విద్యార్థికి పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వాలని జులై 9న హైకోర్టు ఎపిఎంసిని ఆదేశించింది. ఇదే విషయంపై మరో నలుగురు ఎఫ్ ఎంజి విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై తీర్పునిస్తూ దీనికి సంబంధించి పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ ను ఎందుకివ్వడంలేదో సమగ్ర మౌఖిక ఆదేశాలను నెలలోపు జారీ చేయాలని ఈ నెల 4న హైకోర్టు మరో తీర్పునిచ్చింది( ఈ రెండవ తీర్పు అధికార ప్రతి అందాల్సి ఉంది)

**రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత కోరిన అంశాలు**

ఈ నేపథ్యంలో ఎఫ్ఎంజిల ఇంటర్న్‌షిప్ విషయాన్ని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో చర్చించి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.టి.కృష్ణబాబు కొన్ని అంశాలపై స్పష్టత కోరుతూ ఈనెల 5న ఎన్ఎంసికి లేఖ రాశారు. కొవిడ్-19, రష్యా -ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కారణంగా రాష్ట్రానికి తిరిగివచ్చి ఆన్‌లైన్లో వైద్య విద్యను చేపట్టిన ఎఫ్ ఎంజిలు ఏ మేరకు ఆఫ్‌లైన్ ద్వారా చదవాలన్న అంశంతో పాటు ఆయా దేశాలు జారీ చేసే కాంపన్సేషన్ స్టడీ సర్టిఫికెట్‌లో ఎటువంటి వివరాలను పొందుపర్చాలనే అంశాలపై స్పష్టతనివ్వాలని శ్రీ కృష్ణబాబు ఎన్ఎంసిని కోరారు. వీటితో పాటు ఆన్‌లైన్ విద్యకు బదులుగా ఆఫ్‌లైన్ చదవడానికి విద్యా కాలాన్ని పొడిగించాలా అనే అంశంపై కూడా ఆయన స్పష్టత కోరారు.

**ఎన్ఎంసి స్పందన-ప్రజల ప్రాణాలు వైద్యుల చేతిలో ఉంటాయి-రాజీకి చోటులేదు**

పై అంశాలపై ఎన్ఎంసి స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గురువారంనాడు అందింది. తన లేఖలో ఎన్ఎంసి వైద్య విద్యలో అంతర్భాగమైన క్లినికల్ కోర్సుల ప్రాధాన్యతను వివరిస్తూ ఈ కోర్సులకు సంబంధిన విద్యను ఆన్‌లైన్ ద్వారా అభ్యసించడం వీలు కాదని స్పష్టం చేసింది. “వైద్యవిద్య కేవలం పుస్తకాల పఠనానికే పరిమితం కాదని, అతిముఖ్యమైన క్లినికల్ నైపుణ్యాన్ని, ప్రజల ప్రాణాలను కాపాడడానికి తగు నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని కూడా వైద్య విద్యార్థులు పెంపొందించుకోవాలని, ఈ విషయంలో ప్రమాణాలతో రాజీపడితే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని, అసమగ్ర వైద్య విద్యనభ్యసించే వారితో సమాజానికి తీవ్ర ముప్పు ఎదురవుతుందని” ఎన్ఎంసి స్పష్టం చేసింది.
ఈ మేరకు విదేశాల్లో వైద్య విద్యనభ్యసించే వారిలో భారత దేశంలో వైద్య వృత్తి చేపట్టడానికి అవసరమైన అర్హతలు కల్పించే నిమిత్తం 2021నుంచి పలు మార్గదర్శకాలు మరియు పబ్లిక్ నోటీసులు ఇచ్చామని, విదేశీ వైద్య విద్యార్థులకు పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ జారీ చేసే ముందు వాటిని తూచా తప్పకుండా పాటించాలని, ఈ బాధ్యత వివిధ రాష్ట్రాల వైద్య సంఘాలదని ఎన్ఎంసి వివరించింది. తామిచ్చిన 7 పేజీల వివరణలో, ఈ దిశగా ఎన్ఎంసి 2021లో జారీ చేసిన ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేట్ లైసెన్సియేట్ మరియు కంపల్సరీ రొటేటింగ్ మెడికల్ ఇంటర్న్ షిప్ రెగ్యులేషన్స్‌ను ప్రస్తావించింది. ఈ నియమాల ప్రకారం వివిధ దేశాల్లో సాధారణ పరిస్థితుల్లో పూర్తిగా ఆఫ్‌లైన్ ద్వారా వైద్య విద్యనభ్యసించిన వారందరూ స్వదేశంలో తప్పనిసరిగా ఒక సంవత్సరం పాటు ఇంటర్న్‌షిప్ చేయాలని ఎన్ఎంసి పేర్కొంది. దీంతో పాటు కొవిడ్-19 మరియ రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో ఎన్ఎంసి 7-12-2023 మరియు 19-6-2024న జారీ చేసిన పబ్లిక్ నోటీసులను ప్రస్తావిస్తూ%ౌ%వీటి ప్రకారం దేశానికి తిరిగి వచ్చి ఆన్‌లైన్ విద్యనభ్యసించిన కాలాన్ని బట్టి 1 లేదా 2 సంవత్సరాలు అదనంగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందని, విదేశీ వైద్య విద్యార్థుల పాస్‌పోర్టులలో పేర్కొన్న వివరాల మేరకు అదనంగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి ఉంటుందని ఎన్ ఎంసి స్పష్టం చేసింది.

**అవసరమైతే విద్యా కాలాన్ని పొడిగించాలి**

ఆయా విదేశాల్లోని వైద్య విద్యాసంస్థలు జారీ చేసే కాంపెన్సేషన్ స్టడీ సర్టిఫికెట్లలో ఆన్‌లైన్ విద్యకు బదులుగా ఆఫ్‌లైన్ విద్యకు సంబంధించిన పూర్తి వివరాలను పొందుపర్చాలని ఎన్ఎంసి తేటతెల్లం చేసింది. ఆ పత్రాల్లో ఇంటర్న్‌షిప్ నియమాల మేరకు సాధారణ విద్యాకాలాన్ని ఏమేరకు పొడిగించారో, ఆ కాలంలో ఏయే క్లినికల్ కోర్సులను ఎంతకాలంపాటు అభ్యసించారో వివరంగా తెలపాలని ఎన్ ఎంసి స్పష్టం చేసింది. దీంతో పాటు కాంపన్సేషన్ స్టడీ పత్రాలను ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు అధీకృతం చేయాల్సి ఉంటుందని ఎన్ఎంసి తెలిపింది. ఈవిధంగా ఇంటర్న్‌షిప్ నకు సంబంధించిన విషయాలపై స్పష్టతనిచ్చిన ఎన్ఎంసి రాష్ట్ర హైకోర్టు జులై9న ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా ఏపీ వైద్య సంఘం చర్యలు చేపడితే ఇంటర్న్‌షిప్ విషయంలో ఏకపక్షంగా నియమాలను సడలించినట్లవుతుందని ఎన్ఎంసి అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా ఒకే రకమైన వైద్య విద్యాప్రమాణాల సాధన కోసం ఎన్ఎంసి రూపొందించిన నియమాల స్ఫూర్తికి దీంతో విఘాతమేర్పడుతుందని ఎన్ఎంసి పేర్కొంది. ఈ కారణంగా జులై9న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టడానికి అదనపు సమయాన్ని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రివ్యూ పిటిషన్ వేయాలని ఎపిఎంసికి ఎన్ఎంసి సూచించింది. మరో నలుగురు ఎఫ్ఎంజి వైద్యులు పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 4న తీర్పునిస్తూ వీరికి సంబంధించి పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ మంజూరు చేయకపోవడానికి ఎన్ఎంసి నిబంధనల ప్రకారం కారణాలేంటో వివరిస్తూ సమగ్ర మౌఖిక ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది.
జులై9న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడానికి నేడు ఆఖరి రోజు కావడంతో, ఎన్ఎంసి ఇచ్చిన స్పష్టీకరణల నేపథ్యంలో ఆ తీర్పును అమలుపరచడానికి అదనపు సమయాన్ని కోరడంతోపాటు ఇంటర్న్‌షిప్ విషయంలో రెండు తీర్పులకు సంబంధించి స్పష్టత కోరుతూ దేశవ్యాప్తంగా ఒకే రకమైన వైద్య విద్యాప్రమాణాల సాధన కోసం ఎన్ఎంసి రూపొందించిన నియమాల స్ఫూర్తికి దీంతో విఘాతమేర్పడుతుందని ఎన్ఎంసి పేర్కొంది. ఈ కారణంగా జులై9న రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సమగ్రంగా పరిశీలించి తగు చర్యలు చేపట్టడానికి అదనపు సమయాన్ని కోరుతూ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో రివ్యూ పిటిషన్ వేయాలని ఎపిఎంసికి ఎన్ఎంసి సూచించింది. మరో నలుగురు ఎఫ్ఎంజి వైద్యులు పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ పై ఈనెల 4న తీర్పునిస్తూ వీరికి సంబంధించి పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ మంజూరు చేయకపోవడానికి ఎన్ఎంసి నిబంధనల ప్రకారం కారణాలేంటో వివరిస్తూ సమగ్ర మౌఖిక ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర హైకోర్టు ఆదేశించింది.
జులై9న హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడానికి నేడు ఆఖరి రోజు కావడంతో, ఎన్ఎంసి ఇచ్చిన స్పష్టీకరణల నేపథ్యంలో ఆ తీర్పును అమలుపరచడానికి అదనపు సమయాన్ని కోరడంతోపాటు ఇంటర్న్‌షిప్ విషయంలో రెండు తీర్పులకు సంబంధించి స్పష్టత కోరుతూ రాష్ట్ర వైద్య సంఘం నిన్న(ఆగస్టు 7) హైకోర్టులో రివ్యూ పిటిషన్ ను దాఖలు చేసింది.
విదేశీ వైద్య విద్యార్థుల పర్మెనెంట్ రిజిస్ట్రేషన్ అంశాన్ని పరిష్కరించే నిమిత్తం ఆయా అంశాలపై ఎన్ఎంసితో చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర వైద్య సంఘం చైర్మన్ మరియు రిజిస్ట్రార్ గత నెల 7 మరియు 8 తేదీల్లో ఢిల్లీలో ఎన్ఎంసితో చర్చలు జరిపారు. రాష్ట్ర హైకోర్టు జులై 7న తీర్పు ఇచ్చిన తర్వాత హైకోర్టు ఆదేశాలను పాటించడానికి సబంధించి వివిధ అంశాలపై రాష్ట్ర వైద్య సంఘం రిజిస్ట్రార్ పలు మార్లు ఎన్ఎంసి అధికారులతో చర్చించారు. విదేశీ వైద్య విద్యార్థుల ఇంటర్న్‌షిప్ నియమాల విషయంలో రాజీపడడానికి తావులేదని భారతీయ వైద్య సంఘం నిన్న స్పష్టం చేసింది.

# పోషన్ 2.0 లబ్ధిదారుల గుర్తింపు కోసం

## ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను తెచ్చింది వాస్తవమేనా?

**- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రశ్న**

**- సమాధానం ఇచ్చిన కేంద్ర సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్**



కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ 2.0 కింద లబ్ధిదారుల గుర్తింపు కోసం ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను(%ఖీ=వా%) అమలు చేస్తున్న విషయం వాస్తవమేనా అని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ప్రశ్నించారు. పోషన్ ట్రాకర్ యాప్‌లో ఆధార్ ఆధారిత ప్రామాణీకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, గ్రామీణ/గిరిజన ప్రాంతాలలో నెట్‌వర్క్ సమస్య వంటి అంశాలపై ఆరా తీశారు. యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్న పిల్లల ఫోటోల వల్ల పిల్లల గోప్యతపై వివరాలు కోరారు. అలాగే టేక్ హెూమ్ రేషన్ (%ఏఎ=%) అమలుపై పలు ప్రశ్నలు వేశారు. ప్రభుత్వం %ఖీ=వా% నిబంధన అమలును నిలిపివేయాలని/సమీక్షించాలనినిర్ణయించిందా అని వివరాలు ఆరా తీశారు.ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. పోషకాహార లోపం సవాళ్లను అధిగమించడానికి 15వ ఆర్థిక సంఘం సూచనలతో అంగన్‌వాడీ సేవలు, పోషణ్ అభియాన్ సేవలు పోషన్ 2.0 (మిషన్ పోషన్ 2.0) కింద విలీనం చేయబడ్డాయన్నారు. ఇందులో నమోదు చేసుకునేందుకు ఎలాంటి అడ్డంకులు లేవని చెప్పారు.ఈ మిషన్ కింద జాతీయ ఆహార భద్రతా చట్టం షెడ్యూల్-2లో ఉన్న పోషకాహార నిబంధనలకు అనుగుణంగా పోషకాహారం అందించబడుతుందని చెప్పారు. ఈ నిబంధనలు జనవరి 2023లో సవరించబడ్డాయని, పాత నిబంధనలు ఎక్కువగా కేలరీల-నిర్దిష్టంగా ఉండేవని, అయితే, సవరించిన నిబంధనలు నాణ్యమైన ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు సూక్ష్మపోషకాలను అందించేలా తీర్చిదిద్దినట్లు వివరించారు.ఇక ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (%ఖీ=వా%) మాడ్యూల్ ను మొదట ఆగస్టు 2024 నెలలో పైలట్‌గా అమలు చేయబడిందని, అనంతరం డిసెంబర్ 2024లో దేశం అంతటా ఐచ్ఛిక ప్రాతిపదికన అమలు చేశామన్నారు. అప్పటి నుండి, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సిబ్బందికి ఆధార్ డేటాబేస్‌తో ముఖ గుర్తింపును నిర్వహించడానికి శిక్షణ ఇచ్చామన్నారు. అనంతరం జూలై 1, 2025 నుండి ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్‌ను అమలులోకి తెచ్చామన్నారు. %ఖీ=వా% మాడ్యూల్ పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌లో భాగంగా అభివృద్ధి చేయబడిందని, లబ్ధిదారుడి స్థితిగతులను అంచనా వేసేందుకు %వఫ్జ% కూడా నిర్వహిస్తారన్నారు. ఇది ఒకసారి మాత్రమే జరుగుతుందని చెప్పారు. నెలవారీ ప్రాతిపదికన టేక్-హెూమ్ రేషన్ ప్రయోజనాలను పొందడానికి, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ మోడ్‌లో ఫేస్ మ్యాచింగ్‌ను నిర్వహించవచ్చని, పదేపదే %వఫ్జ% అవసరం లేదన్నారు. తక్కువ డిజిటల్ కనెక్టివిటీ ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని ఆఫ్‌లైన్ మోడ్ ఫీచర్ ను అభివృద్ధి చేశామని, తక్కువ ఎండ్ వెర్షన్ ఫోన్‌లకు కూడా ఫేషియల్ రికగ్నిషన్ ఫీచర్ అమలు అవుతుందని సమాధానం ఇచ్చారు. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు బాల్ ఆధార్‌లో ఎటువంటి బయోమెట్రిక్ డేటా ఉండదు కాబట్టి 6 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న పిల్లలకు, తల్లి/తండ్రి/సంరక్షకుల ఫేస్ రికగ్నిషన్ చేయబడుతుందన్నారు. ఆగస్టు 5, తల్లి/తండ్రి/సంరక్షకుల ఫేస్ రికగ్నిషన్ చేయబడుతుందన్నారు. ఆగస్టు 5, 2025 నాటికి, టేక్ హెూమ్ రేషన్ (%ఏఎ=%) కోసం నమోదు చేసుకున్న 4.91 కోట్ల మంది అర్హతగల లబ్ధిదారులలో 3.69 కోట్ల మంది లబ్ధిదారుల ఫేస్ క్యాప్చరింగ్, %వ-ఫ్జ% పూర్తయినట్లు వివరించారు. పోషన్ 2.0 వ్యవస్థలో వివిధ డేటా రక్షణ భద్రతా చర్యలు పాటిస్తున్నట్లు కేంద్ర మంత్రి వివరించారు. లబ్ధిదారుని డేటా రక్షణ ప్రోటోకాల్‌లకు లోబడి ఉంటుందని చెప్పారు. ముఖ ధృవీకరణకు సంబంధించిన అన్ని అభ్యర్థనలు, ప్రతిస్పందనలు తర్వాత ఎన్‌క్రిప్ట్ అయి ట్యాంపరింగ్ కాకుండా సురక్షితంగా ఉంటుందన్నారు. ఉపయోగించే డివైజ్‌లో ఎలాంటి చిత్రాలు లేదా డేటా శాశ్వతంగా నిల్వ చేయబడదని స్పష్టం చేశారు. లబ్ధిదారుల డేటా బహిరంగంగా అందుబాటులో ఉండదని, కేవలం ధృవీకరణ కోసం అధికారిక సిబ్బందికి అందుబాటులో ఉంటుందన్నారు. పోషన్ ట్రాకర్ అప్లికేషన్‌ను సాధారణంగా అంగన్‌వాడీ వర్కర్లు ఉపయోగిస్తారని, ఇతరులకు దీనితో ఎలాంటి ప్రమేయం ఉండదని వివరించారు.

## మారెడ్డి లతారెడ్డి ని అఖండ మెజార్టీతో గెలిపించండి

**-ఉపఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మడకశిర ఎమ్మెల్యే రాజు...**

**-పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి తరపున జోరుగా ఎన్నికల ప్రచారం**



పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల సందర్భంగా కూటమి తరపున పోటీ చేస్తున్న మారెడ్డి లతారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని పులివెందుల ఓటర్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు విజ్ఞప్తి చేశారు. పులివెందుల మండలంలోని ఆర్.తుంపలపల్లి ఎస్సీ కాలనీలో పార్టీ నేతలతో కలిసి ఎం.ఎస్.రాజు లతారెడ్డి తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆర్.తుంపలపల్లి ఎస్సీ కాలనీలోని ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అక్కడి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ఎన్నికల కరపత్రాలను పంపిణీ చేశారు. పులివెందుల జెడ్పీటీసీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డిని గెలిపిస్తే, తమ ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.రాజుతో పాటు ఉమ్మడి అనంతపురంజిల్లా ఏడీసీసీ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కప్పిర రేవతి ని పరామర్శించిన వేమిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి

నెల్లూరు నగరం ఆగస్టు 8



తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి తల్లి లలితమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి గురువారం రాత్రి ఆమె నివాసానికి వెళ్లి పరామర్శించారు. తల్లి లేని లోటు తీర్చలేనిదని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణపవరంలో రోడ్డు ప్రమాదం ముగ్గురికి తీవ్ర గాయాలు






నాదెండ్ల :మండలం గణపవరం గ్రామం వద్ద ఒంగోలు నుంచి గుంటూరు వెళ్తున్న కారు గణపవరం కొత్త బైపాస్ వద్ద అదుపుతప్పి డివైడర్ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి.వారు రెగ్యులర్ చెకప్ కోసం గుంటూరులోని ఒక ఆసుపత్రికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.సమాచారం అందుకున్న హైవే అంబులెన్స్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను గుంటూరు వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం వారికి చికిత్స అందిస్తున్నారు.

## కూటమి ప్రభుత్వ జెడ్ పి టీ సీ అభ్యర్థి తో కలిసి ప్రచారంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి, ఎమ్మెల్యే కోటంరెడ్డి

### లిమలకాట్ పల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి పార్టీ అభ్యర్థి అద్దులూరి ముద్దుకృష్ణారెడ్డిని గెలిపించాలని కోరిన మంత్రి మండిపల్లి



ఒంటిమిట్ట మండలం, సాలాబాద్ గ్రామ పంచాయతీ, మలకాట్ పల్లి హరిజనవాడల నందు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జగన్మోహన్ రాజు టిడిపి అభ్యర్థితో కలిసి ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు...స్థానికంగా ఉండే నాయకులు పార్టీ బలపర్చిన అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఉంది...ఒంటిమిట్ట మండల అభ్యర్థి మరియు మండల గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in